
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



వికారాబాద్

సోమవారం 1 జనవరి 2018 | 20




నయా.. జోష్

- కోటి ఆశలు.. శతకోటి ఆకాంక్షలతో కొత్త సంవత్సరానికి స్వాగతం
- ఘనంగా నయా సాల్ వేడుకలు
- హ్యాపీ న్యూ ఇయర్ అంటూ బైక్‌లపై తిరిగిన యువత
- రిసార్ట్స్, ఫ్యామిలీ దాబాల అలంకరణ
- కిక్కిరిసిన బేకరీలు, మిఠాయి దుకాణాలు
- సందర్శకులతో కళకళలాడిన అనంతగిరి పర్యాటక కేంద్రం

పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నయా సాల్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కోటి ఆశలు.. శతకోటి ఆకాంక్షలతో కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. యువత బైక్‌లపై తిరుగుతూ విష్‌యూ హ్యాపీ న్యూఇయర్ అంటూ ఉత్సాహం వ్యక్తం చేశారు. వేడుకలకు రిసార్ట్స్, ఫ్యామిలీ దాబాలను అలంకరించారు. కొనుగోలుదారులతో బేకరీలు, స్వీట్ షాపులు, బ్రేవరీస్ షాపులు కిటకిటలాడాయి. పర్యాటకుల తాకిడితో అనంతగిరి పర్యాటక కేంద్రం కళకళలాడింది. వేడుకల్లో అపశృతులు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి ఆంక్షలు విధించారు.

7 లో



సాగుకు నిరంతర విద్యుత్ సరఫరా నేటి అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు విద్యుత్‌శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ నిర్ణయంపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇష్టానుసారంగా విద్యుత్‌ను వినియోగిస్తే భూగర్భ జలాలు అడుగంటి వేసవి కంటే ముందే నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని విద్యుత్, భూగర్భ జల శాఖల అధికారులు హెచ్చరిస్తున్నారు.

పవర్ ఫుల్

- 24/7 విద్యుత్
- నేటినుంచి వ్యవసాయానికి సరఫరా
- ఏర్పాట్లు పూర్తి
- రైతన్నలకు కరెంట్ కష్టాలు దూరం
- ఆటోస్టార్టర్లు తొలగించాలి
- నీటి వృథాకు చెక్ పెట్టాలి
- అప్పుడే ప్రభుత్వ సంకల్పం సాకారం

7 లో

రూ. 832 కోట్లతో బీటీ రోడ్లు



- మూడు విడతల్లో 1246 చెరువులను రూ.485 కోట్లతో అభివృద్ధి
- రూ.2004 కోట్లతో 'మిషన్ భగీరథ' పనులు
- కొత్త ఏడాది ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధికి పునరంకితమవుదాం..
- ఉమ్మడి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
- రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

8 లో

పాలమూరు ఎత్తిపోతలతో

సస్యశ్యామలం



పరిగి సెగ్మెంట్‌లో 1.25 లక్షల ఎకరాలు సాగులోకి..

కొత్త ఏడాది సంకల్పం సిద్ధించాలని ఆశిద్దాం..

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును నిర్మిస్తే పరిగి నియోజవర్గం మరో ఉభయగోదావరిలా కానుంది. ఈ ప్రాజెక్టు ద్వారా పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలోని 58 మండలాల్లోని పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా డిజైన్ చేశారు. పరిగి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో దాదాపు లక్షా 25 వేల ఎకరాల భూమికి సాగునీరు అందనుంది.

7 లో

వరినాటులో 'కాలిబాటలు'



వరినాటులో కాలిబాటలతో నాటు వేసిన చేను

ప్రయోజనాలు అధికం
మెళకువలతో అధిక దిగుబడి

కీసర రూరల్ : జిల్లాలో రబీ సీజన్ నాట్లు ప్రారంభమయ్యాయి. అధికంగా రైతులు బోరుబావుల ద్వారా సాగు చేస్తున్నారు. జిల్లాలో ఈ సీజన్లో దాదాపు 4500 ఎకరాల్లో వరి సాగయ్యే అవకాశాలున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వరినాట్లు వేశారు. ఇంకా వేయాల్సి ఉంది. సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అనుకున్న స్థాయిలో దిగుబడి సాధించలేక పోతున్నారు. మెళకువలు పాటించి అధిక దిగుబడులు పొందొచ్చంటున్నారు వ్యవసాయ శాఖ అధికారులు. వరి నాట్ల సమయంలో మొక్కలు దగ్గరదగ్గర నాటడంతో తెగుళ్ల వ్యాప్తి చెంది పంటకు ఇబ్బందికరంగా మారుతున్నాయి. వరినాట్లు వేసే సమయంలో కాలిబాటలు వదిలితే అనేక ఉపయోగాలు ఉంటాయని వ్యవసాయశాఖ అధికారులు వివరిస్తున్నారు.

అధిక మొక్కలు నాటితే ఇబ్బందే

వరి నాట్ల సమయంలో ఎక్కువ మొక్కలు నాటితే దిగుబడి పెరుగుతుందని రైతులు భావిస్తుంటారు. ఇది సరైంది కాదు. సాగులో మొక్కల సాంద్రత కీలకమైంది. మొక్కలు దగ్గర దగ్గర నాటడం వల్ల అంతర వాతావరణం అనుకూలించదు. దీంతో గాలిలో తేమ చీడపీడలకు అనుకూలంగా మారుతుంది. మొక్కలు విస్తరించి ఆకులు పొడవు పెరిగిన కొద్ది చీడపీడల ఉధృతి అధికమవుతుంది.

కాలిబాటలతో లాభాలు

వరిలో తెగుళ్ల బెడదను తగ్గించడానికి పొలంలో కాలిబాటలు, పాయలు తీయడం, దారులు చేయడం చేయాలి. ప్రతి చదరపు మీటరుకు 33 కుదుళ్ల వచ్చే విధంగా నాటాలి. ప్రతి కుదురుకు రెండు లేదా మూడు కర్రలు వచ్చే విధంగా నాటుకోవాలి. నాటిన రెండు మూడు రోజుల తర్వాత ప్రతి రెండు మీటర్లకు ఒక అడుగు వెడల్పు కాలిబాట వచ్చే విధంగా తూర్పు పడమర దిశలో కాలిబాటలు తీసుకోవాలి.

ఈ కాలిబాటల వల్ల 40రోజుల వరకు అంతగా ఉపయోగముండదు. అప్పటి వరకు మొక్కలు వృద్ధి చెందవు. ఈ సమయంలో కాలిబాటలో పచ్చిరొట్ట ఎరువులు పెంచి 35రోజుల వయసులో అంటే పూతదశలో ఆదేకాలిబాటలో తొక్కొచ్చు. దీంతో మొక్కకు ఎరువునుసైతం అందించొచ్చు. కాలిబాట వల్ల సాగు నీటి వాడకం, మొక్క సామర్థ్యం పెరుగుతుంది. లేని పక్షంలో అధికంగా పెట్టిన నీరు మొక్కల మధ్య ఉంటే సూక్ష్మస్థాయి వాతావరణ పరిస్థితులను ప్రభావితం చేస్తుంది. దీనికి తోడు వరిపంటకు నీటిని అధికంగా ఉపయోగిస్తారు. పంటకు తగిన గాలి, సూర్యరశ్మి, ఉష్ణోగ్రత పుష్కలంగా అబిస్తే చీడపీడలకు ప్రతికూల వాతావరణం పెరుగుతుంది. ముఖ్యంగా బూడిదరంగు దోమ, తెల్లదీపపు దోమ పురుగులను అదుపు చేయవచ్చు. దోమలు పచ్చదీపపు దోమ పురుగులను వరిచేను దిగువన దుబ్బులను ఆశించి నష్టపరుస్తాయి. చేను కదిలించినప్పుడు ఎగురుతూ కనిపిస్తాయి. వీటిని నియంత్రించడానికి కాలిబాటలు ఎంతో ఉపయోగపడుతాయి.

సమగ్ర సస్యరక్షణకు అనుకూలం

కాలిబాటలు సమగ్ర సస్యరక్షణలో ఒక భాగంగా నిలుస్తుంది. ఎరువులను కాలిబాటల వెంట నడిచి వేస్తే పొలం అంతా సమానంగా పడుతుంది. పంటలకు వేసిన సేంద్రీయ ఎరువు త్వరగా చివకాలంటే తగిన గాలి, వెలుతురు, సూక్ష్మజీవులు అవసరం. కాలిబాటలతో మొక్కలకు ఎక్కువగాలి, సూర్యరశ్మి, తగినంత ఉష్ణోగ్రత లభిస్తుంది. అధిక తేమశాతం నియంత్రించబడుతుంది. కిరణజన్య సంయోగక్రియ బాగా జరిగి మొక్కల్లో పత్రహరితం అధికంగా ఉత్పత్తి అయి దిగుబడి పెరుగుతుంది.

కల్తీ మొక్కలను తొలగించొచ్చు

వరిలో వేరే రకాల దుబ్బులను ఏరివేసి పంటనాణ్యతను పెంచొచ్చు. తేలికగా కలుపును నిర్మూలించవచ్చు. సమర్థవంతంగా ఎలుకలను నివారించవచ్చు. కాలిబాటల వల్ల ఎలుకల బొరియలు గుర్తించి తగు నివారణ చర్యలు చేపట్టడం సులభం. వరికోత సమయంలో కిందపడిన చేనును నిలబెట్టడం, జడలు చుట్టడం లాంటివి కాలిబాటలతో సులువుగా చేయవచ్చు.



ప్రమాదకరంగా పోతారం చౌరస్తా

» పోతారం చౌరస్తా వద్ద కటికచీకటితో పెను ప్రమాదాలు

» హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికుల మొర

» పట్టించుకోని అధికారులు, చోద్యం చూస్తున్న పాలకులు


శామీర్‌పేట రూరల్ : శామీర్‌పేట మండలం పోతారం చౌరస్తా వద్ద నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చౌరస్తాలో మూడు దారులుండి మూలమలుపులు ఎక్కువగా ఉండడంతో చౌరస్తాలో నిత్యం ప్రమాదాలు జరిగి అమాయకులైన ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. తుర్కపల్లి నుండి లక్ష్మాపూర్ రోడ్డుకు వచ్చే వాహనాలు స్పీడుగా రావడంతో హైద్రాబాద్ నుండి వచ్చే వాహనాలు కనిపించక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. హైద్రాబాద్ నుండి వచ్చే పెద్ద వాహనాలు మూలమలుపుల వద్ద వేగంగా రావడంతో వాహనాలు పల్టీలు కొట్టి ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీకొడుతున్నాయి. దీంతో చిన్న వాహనాలతో ప్రయాణించే వాహనాదారులు టిప్పర్లు, బస్సులు ఇతర వాహనల కింద పడి కాళ్లు, చేతులు, ప్రాణాలను సైతం పోగొట్టుకుంటున్నారని పలువురు వాపోతున్నారు. ఈ రోడ్డు వద్ద ఎటువంటి సూచిక బోర్డులు అధికారులు ఏర్పాటు చేయలేదు. దీంతో మారుమూల గ్రామాలకు వెళ్లె ప్రజలు దారి తెలియక పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు విస్తరణలో భాగంగా పెద్దగా మారింది. కాగా ఈ చౌరస్తా వైపు వాహనాలు స్పీడుగా రావడంతో ఎవరు ఎటువైపు వెళ్తున్నారో తెలియక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ చౌరస్తాలో బస్టాండ్ లేక ప్రయాణికులు ఎక్కడ నిలబడాలో తెలియక ఎండలో నిలబడుతూ అవస్థలు పడుతున్నారు. కాగా ఈ చౌరస్తాలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేస్తే చీకట్లో ప్రమాదాలు జరుగకుండా ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల ఈ రోడ్డులో ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొనడంతో కాలు విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. గతంలో ఈ చౌరస్తాలో కాంక్రీట్ మిషన్ బండి ఢీకొని నిండు గర్భిణి మృతి చెందింది. ఇలా ఈ రోడ్డుపై అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఇప్పటికైన అధికారులు వెంటనే స్పందించి ఈ చౌరాస్తలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసి స్పీడు బ్రేకర్లు వేయించాలని సూచిక బోర్డులు పెట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నత్తనడకన 'వాటర్ గ్రిడ్'

మార్చినాటికి ఇంటింటికి నల్లా నీరందేనా?



తక్కళ్లపల్లి పంచాయతీ ఎదుట నెలరోజులుగా పడి ఉన్న పైపులు



మంగలిగడ్డతండా వద్ద వదిలేసిన పైప్‌లైను

యాచారం : మిషన్‌భగీరథ పథకం కింద మార్చి నాటికల్లా ఇంటింటికి తాగు నీటి నందించే పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల, హయత్‌నగర్ మండలాలకు తాగు నీటిని కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామం నుంచి సరఫరా చేస్తారు. ఇక ముచ్చర్లలో 70ఎంఎల్‌డీ సామర్థ్యం గల ట్యాంకు. 1000 కిలోలీటర్ల సామర్థ్యం గల ఓవర్‌హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు నిర్మిస్తున్నారు. కందుకూరు, మహేశ్వరం మండలాల ప్రజలకు 300 కిలోలీటర్ల సామర్థ్యంగల ట్రీట్ ప్లాంట్ల ద్వారా నీటిని పంపిణీ చేస్తారు. ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, హయత్‌నగర్, శంషాబాద్ మండలాల ప్రజలకు 1000 కిలోలీటర్ల సామర్థ్యం గల ఓవర్‌హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా నీటిని పంపిణీ చేయాల్సి ఉంది. మొత్తం 830 కిలోమీటర్ల పైప్‌లైన్ వేయాల్సి ఉంది. ఈ పనులు గత ఆరునెలలుగా సాగుతున్నాయి. ఇబ్రహీంపట్నం, హయత్‌నగర్, మంచాల మండలాలకు తాగు నీటి నందించడం కోసం నాగార్జున సాగర్- హైదరాబాద్ ప్రధాన రహదారి పక్కన పైప్‌లైన్లు బిగిస్తున్నారు. తమ్మలోనిగూడ గేటు, ఆగాపల్లి గ్రామాల వద్ద పైప్‌లైన్ బిగించడం కోసం 8 గజాల లోతు గోతి తవ్వి పైప్‌లైన్ బిగిస్తున్నారు. ముచ్చర్ల నుంచి ఇబ్రహీంపట్నం, మంచాల, హయత్‌నగర్ ప్రాంతాలకు నీరు తరలించే ప్రధాన పైప్‌లైన్లు నేటికి చాలా చోట్ల బిగించలేదు. ప్రధాన పైప్‌లైన్లతో పాటు ఆయా గ్రామాలకు నీటిని తరలించే పైప్‌లైన్లు పనులు50 శాతం మేర కూడా పూర్తి కాలేదు. అనేక చోట్ల ఓహెచ్ఎస్ ఆర్ వాటర్ టాంకుల నిర్మాణం పనులు కూడా ఒక్క గ్రామంలో పూర్తి కాలేదు. కేవలం పిల్లర్ల వరకే ఓహెచ్ఎస్ఆర్ వాటర్ టాంకుల నిర్మాణం పనులు ఆగిపోయాయి. ఓహెచ్ఎస్ ఆర్ వాటర్ టాంకులలోకి నీటిని ఎక్కించే పనులు ఇంత దాక పూర్తి కాలేదు.

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా మార్చి నాటికి ఇంటింటికి తాగు నీటిగా కృష్ణా నీరు అందుతుందా లేదా అని అధికార టీఆర్ఎస్ నేతలు కూడా ఆందోళన చెందుతున్నారు. వాటర్‌గ్రిడ్ పనుల తీరుపై సంబంధిత అధికారుల నిఘా కొరవడడంతో కాంట్రాక్టర్లు వారి ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గున్‌గల్-ఆగాపల్లి గ్రామాల మధ్య ప్రధాన పైప్‌లైన్ల బిగింపు పనులు మూడడుగులు ముందుకి ఆరడుగులు వెనక్కి అన్న చందంగా సాగుతున్నాయి. మీర్‌ఖాన్‌పేట నుంచి యాచారం మండల కేంద్రం వరకు కూడా వాటర్ గ్రిడ్ పైప్‌లు బిగించడంలేదు. నందివనపర్తి నుంచి అయ్యవారిగూడ వరకు కొంతమేర పైప్‌లైన్లు వేశారు. ఇక చిన్నతూండ్ల, ధర్మన్నగూడ, గడ్డమల్లాయగూడ, తమ్మలోనిగూడ తదితర గ్రామాలకు నీటిని తరలించే పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఇంట్రావిలేజ్‌పైప్‌లైన్లు బిగించడం కోసం తెచ్చిన పైప్‌లైన్లు తక్కళ్లపల్లి పంచాయతీ ముందు నెలరోజులుగా మూలుగుతున్నాయి.

ఓహెచ్ఎస్ఆర్ వాటర్ టాంకు లోకి నీరు సరఫరా చేసే పైప్‌లైన్లు మీర్‌ఖాన్‌పేటలో నాలుగు నెలలుగా పడి ఉన్నాయి. అనేక గ్రామాలకు ఇంట్రావిలేజ్ పైప్‌లైన్ల పనులతో పాటు ఓహెచ్ఎస్ఆర్ టాంకులలోకి నీరు పంపేందుకు పైప్‌లైన్లు బిగించలేక పోతున్నారు. యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్లు బిగించి మార్చి నెల చివరి నాటికి జనాలకు ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని టీఆర్ఎస్ నేతలు తాపత్రయపడ తున్నారు. కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట నుంచి యాచారం మండలం కుర్మిద్ద మీదుగా తాడిపర్తి, నానక్‌నగర్ గ్రామాలకు నీరు తరలించే పైప్‌లైన్లు పనులు పూర్తి కాలేదు. పైప్‌లైన్ల బిగింపు పనులను త్వరితగతిన పూర్తి చేయించడంలో అధికారులు మెతక వైఖరి అవలంబిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వాటర్‌గ్రిడ్ పనులను ఇటీవల ఇబ్రహీంపట్నం, మహేశ్వరం ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, తీగల కృష్ణారెడ్డిలు సందర్శించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని వారు సంబంధిత అధికారులను ఆదేశించారు. మార్చి నాటికి రెండు నియోజకవర్గాలలో ఇంటింటికి నల్లా కనెక్షన్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు అధికారులను ఆదేశించారు. అయినా సంబంధిత అధికారులు వాటర్ గ్రిడ్ పనులు ముమ్మరం చేయలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా అధికారులు నిర్లక్ష్యం వీడి యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్లు బిగించి మార్చి నాటికి ఇంటింటికి తాగు నీరందేలా చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు. నేడు ఆయా గ్రామాలలో ఉన్న పాత పైప్‌లైన్ల ద్వారానే ఇంటింటికి నల్లా కనెక్షన్‌తో ప్రజలకు తాగు నీరు అందించాలని సంబంధిత అధికారులు యోచిస్తున్నట్లు తెలిసింది.



కొలన్‌గూడ వద్ద పడి ఉన్న ప్రధాన పైపులు

నూతన సంవత్సర శుభాకాంక్షలు -2018

న్యూ ఇయర్ వేడుకలకు ఆలయాల ముస్తాబు

వికారాబాద్ (ఫీచర్స్): నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు ఊరూ, వాడా అంతా సిద్ధమయ్యాయి. వేడుకల్లో భాగంగా పట్టణాలు, గ్రామాలు తేడా లేకుండా అన్ని చోట్లా కూడా యువత ఆదివారం అర్ధరాత్రి వరకు వేచి చేసి కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. బాణ సంచాలు, కాలుస్తూ, కేక్ కట్ చేస్తూ ఆట,పాటలతో యువతీ, యువకులు సందడి చేశారు. ఇక నూతన ఆంగ్ల సంవత్సరాది ప్రారంభాన్ని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉండడంతో జిల్లా పరిధిలోని ప్రముఖ ఆలయాలన్నీ ముస్తాబయ్యాయి. ప్రతి ఏటా ఈ రోజున ప్రజలు ఆలయాలకు వెళ్లి ఏడాదంతా తమకు శుభం జరగాలని కోరుకుంటూ తమ ఇష్ట దైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దీనిని దృష్టిలో ఉంచుకున్న ఉత్సవ కమిటీలు ఆలయాలను సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. ముఖ్యంగా అనంతగిరి పద్మనాభ స్వామి ఆలయం, వికారాబాద్ సమీపంలోని బుగ్గ, పూడూరు మండల పరిధిలోని దామగుండం, కుల్కచర్ల మండలం పాంబండ రామలింగేశ్వర ఆలయాలు, తాండూరులోని భద్రేశ్వర ఆలయం, భూకైలాస్ శివాలయం, కొడంగల్, మైలారం, పరిగిలోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయాలను భక్తులు భారీగా దర్శించుకునే అవకాశం ఉంది. వీటితో ఆయా గ్రామాల్లోని శివాలయాలు, హనుమాన్ మందిరాలు సైతం భక్తులతో కిటకిటలాడనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజున అధికారికంగా సెలవు కూడా ప్రకటించడంతో ఉద్యోగస్తుల కుటుంబాల్లో సంతోషం వ్యక్తమవుతోంది. ఇక పలు పాఠశాలలు, కళాశాలల్లోనూ న్యూ ఇయర్ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ఎక్కడ చూసినా కొత్త సంవత్సర ప్రారంభ హడావిడితో సందడి వాతావరణం నెలకొంది.



న్యూ ఇయర్ వేడుకలకు ముస్తాబైన మైలారం వేంకటేశ్వరస్వామి ఆలయం

పర్యాటకులు, భక్తుల సందడి

అనంతగిరి: అనంతగిరి అనంత పద్మనాభ స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకుంది. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. సెలవు దినం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. వికారాబాద్ నుంచి అనంతగిరి వెళ్లే దారులన్నీ పర్యాటకులతో కన్పించారు.

అనంత పద్మనాభ స్వామిని ఆర్టీఐ కమిషనర్ మురళి దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం ఆలయానికి వచ్చిన ఆయనకు అలయ అధికారులు స్వాగతం పలికారు. స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ట్రెక్కింగ్‌లో పర్యాటకులు



అనంతగిరిలో భక్తుల సందడి



'విద్యారంగానికి బడ్జెట్‌లో 12 శాతం పెంచాలి'



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు


వికారాబాద్ అర్బన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 12 శాతం నిధులు కేటాయించాలని, టీఆర్‌టీలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 26 వేల ఉపాధ్యాయపోస్టులు భర్తీ చేసి కేజీ టూ పీజీ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని గౌలికార్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన అయ్యమోళ్ల కిష్టయ్య టీఎస్ యూటీఎఫ్ సీనియర్ నాయకులు పదవి విమరణ అభినందన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. స్వాతంత్య్ర వచ్చిన నాటి నుండి నేటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్లక్ష్య పరుస్తూ కేవలం 2 శాతం నుండి 3 శాతం మాత్రమే నిధులు కేటాయిస్తాయని 60 ఏండ్ల పోరాటంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా 3 శాతం నిధులు కేటాయింపు దాటడం లేదని రాష్ట్ర ప్రభుత్వం బంగారు తెలంగాణ కల నెరవేర్చుటకు విద్యారంగానికి అధిక నిదులు కేటాయించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 26 వేల ఉపాధ్యాయ పోస్టులకు రాష్ట్ర ప్రబుత్వం కేవలం 8 వేల పై చిలుకు పోస్టులకు నోటిఫికేషన్ దారుణమని, రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ సవరించి మిగితా 18 వేల పోస్టులను చేర్చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన కేజీ టూ పీజీ హామిలను నెర వేర్చడానికి ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ మండల కమిటీ క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధికార పత్రిక ప్రధాన సందపాదకులు మాణిక్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రత్నం, ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, జిల్లా కోశాధికారి బాబురావు, జిల్లా కార్యదర్శులు పవన్‌కుమార్, కరుణాకర్, జిల్లా కౌన్సిలర్లు కిష్టయ్య, రత్నం, వికారాబాద్, మోమిన్‌పేట, నవాబుపేట, దోమ, పరిగి, మర్పల్లి, ధారూరు, పరిగి బాధ్యులు వినోద్‌కుమార్, పరమేశ్, పరమేశ్, శ్రీనివాస్, రాములు, రవిందర్, బుచ్చయ్య, అరవింద్, బాలయ్య, బురాన్, సాబేర్ పాల్గొన్నారు.





ఉత్తమ రైతు ప్రవీణ్‌గౌడ్‌కు సన్మానం

ధారూరు: ధారూరుకు చెందిన ఉత్తమ రైతుగా ఎంపికైన ప్రవీణ్ గౌడ్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్‌లు సన్మానించారు. ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రైతు ప్రవీణ్ గౌడ్‌ను శాలువ కప్పి. బోకే ఇచ్చి సన్మానించి అభినందించారు. కాగా ధారూరులోని తన పొలంలో సేంద్రియ వ్యవసాయం, డ్రమ్ సీడర్ ద్వారా వరినాటు, కంది మొక్కలను పెంచి నాటి సాగు చేయటం, పంటల సాగులో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించటంతో రైతు ప్రవీణ్ గౌడ్‌ను ఉత్తమ రైతుగా వ్యవసాయ శాఖ ఎంపిక చేసింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఏడీఏ దివ్యజ్యోతి పాల్గొన్నారు.



స్నానానికని వెళ్లి కుంటలో గల్లంతైన వ్యక్తి

పూడూరు: కుంటలో స్నానానికి వెళ్లి ఓ వ్యక్తి గల్లంతయ్యాడు. దోమ మండల పరిధిలోని మోత్కుర్ గ్రామానికి చెందిన బైండ్ల యాదయ్య (42)వికారాబాద్‌లోనే ఉంటూ దినసరి కూలిగా పనిచేస్తుండేవాడు. అతను అయితే స్వగ్రామంలో దాయదుల్లో ఒకరు మృతిచెందగా ఆదివారం అంత్యక్రియలకు వచ్చాడు. ఆ తర్వాత గ్రామ శివారులో ఉన్న కుమ్మరి కుంటలో స్నానానికని వెళ్లి పొద్దుపోయిన తిరిగి రాలేదు. స్నానానికని వెళ్లి రాకపోవడంతో అనుమానం వచ్చి కుంటలఎంతవెతికిన అచూకి మాత్రం లభించలేదు. ఈ విషయమై గ్రామస్థులు దోమ పోలీసులకు సమాచారం అందించారు.



యాదయ్య గల్లంతైన కుమ్మరికుంట ఇది





పరిగి

నేడు సాఫ్ట్‌లైన్ పరీక్ష ఫలితాలు

పరిగి: పరిగిలోని సాఫ్ట్‌లైన్ కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో డిసెంబర్ మూడున నిర్వహించిన ట్యాలెంట్ టెస్ట్ ఫలితాలను జనవరి ఒకటిన సోమవారం పరిగిలోని సాఫ్ట్‌లైన్ కార్యాలయంలో విడుదల చేయడం జరుగుతుందని సాఫ్ట్‌లైన్ డైరక్టర్ బి.ఆంజనేయులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఈ నెల మూడున నిర్వహించిన పరీక్షలకు 34 పాఠశాలల నుంచి 2063 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. పరీక్ష రాసిన ముగ్గురికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు, ప్రతి పాఠశాలకు మరో ఐదు బహుమతులను అందజేస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9701685454ను సంప్రదించాలని ఆయన సూచించారు.

మరికల్‌లో
14వ రోజుకు చేరిన రిలే దీక్షలు



కొనసాగుతున్న దీక్షలు

కులకచర్ల: మండల పరిధిలోని మరికల్ గ్రామంలో ఆదివారం 14వ రోజు కూడా రిలే దీక్ష కొనసాగింది. మహబూబ్‌నగర్ జిల్లాలో విలీనమైన తమ గ్రామాలను కులకచర్ల మండలంలోనే కొనసాగించాలని జేఏసీ ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. జిల్లాలను కుదిస్తున్న నేపథ్యంలో తమ గ్రామాలైన మరికల్, మల్కాపూర్, కొత్తపల్లి, కన్మన్‌కాల్వ గ్రామాలను కుకలచర్ల మండలంలోనే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.

జేఏసీ మండల చైర్మన్‌గా లక్ష్మణ్

దోమ: టీజేఏసీ పరిగి నియోజకవర్గ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ఆధ్వర్యంలో దోమ మండల టీజేఏసీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల జేఏసీ చైర్మన్‌గా డి. లక్ష్మణ్, కన్వీనర్‌గా జె.నారాయణ, కో-ఆర్టీనేటర్‌గా వెంకట్, కో-కన్వీనర్‌లుగా ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, బి. సెభాష్‌చందర్, కె.శ్రీనివాస్, కె.గణేష్, సిహెచ్.రవిబాబు, హరిబాబు, సలహాదారులుగా టి.రాములు, వెంకట్‌రాములు, మొగులయ్య, కార్యవర్గసభ్యులు శ్రీశైలం, టి.రమేష్ ప్రచార కార్యదర్శిగా జి.పవన్‌కుమార్ తదితరులను ఎన్నుకున్నారు.

రాఘవాపూర్‌లో
ముదిరాజ్ సంఘం ఎన్నిక

పరిగి: మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలో ఆదివారం ముదిరాజ్ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ముదిరాజ్ సంఘం కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోయిని రాములు, ప్రధానకార్యదర్శిగా బి.ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా బి.గోపాలకృష్ణ, కోశాధికారిగా బి.రాంచంద్రయ్య, కార్యదర్శులుగా రాములు, నవీణ్‌కుమార్, మల్లెశ్‌లతోపాటు, 15 మంది కార్యవర్గ సభ్యులను ఎనునకున్నారు. కార్యవర్గ ఎన్నిక కార్యక్రమంలో మండల నాయకులు బి.బాబు, సంతోషన్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

మిట్టకంకల్‌లో గంపజాతర

పూడూరు: మండల పరిధిలోని మిట్టకంకల్ గ్రామంలో గంపజాతర కార్యక్రమాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఆదివారం గంపజాతర కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులంతా కలసి ఒక్క రోజు పాటు ఊరిచివరి వంటవార్పు చేసుకుని వనబోజనాలు చేశారు. కుటుంబ సమేతంగా ఇష్టమైన వంటకాలను చేసుకుని ఊరంతా ఒక చోట చేరి బోజనాలు చేశారు. ప్రతి ఏట ఏడాది చివరిలో గ్రామంలో ఈ పండుగను జరుపుకుంటామని గ్రామస్థులన్నారు.

న్యూ ఇయర్ జోష్..

▸▸ భారీగా కేక్‌లు, మద్యం అమ్మకాలు



బేకరీలో కేక్‌ల అమ్మకాలు

పరిగి: కొత్త సంవత్సర వేడుకలకు ఆదివారం కలిసిరావడంతో మధ్యాహ్నం నుంచే న్యూఇయర్ జోష్ కనిపించింది. కొత్త ఏడాదికి స్వాగతం పలికే వేదికలో భాగంగా కేక్‌లు కట్ చేయడం కొంతకాలం నుంచి అనవాయితీగా వస్తోంది. కేకుల అమ్మకాలకు భలే గిరాకీ కనిపించింది. పరిగి పట్టణంలోని 23కిపైగా బేకరిలు, స్వీట్‌హౌజ్‌లు ఉంటాయి. ఆదివారం సాయంత్రం జనంలో కిటకిటలాడుతూ కనిపించాయి. కేక్ కిలో రూ.250 నుంచి రూ.350 వరకు విక్రయించారు. ఈ సారి మాత్రం న్యూఇయర్ సంబరాలకు యువత మొదలుకొని మహిళలు, వృద్ధులకు వరకు సిద్ధం చేసుకుకోవడం కనిపిచింది. రకరకాలుగా వేరైటి కేక్‌లు, పెద్ద సైజ్ కేక్‌లను ప్రత్యేకంగా తయారు చేయించుకున్నారు. మందు,విందులతో మస్తు మజా చేసుకునేందుకు అవసరమైన వనరులను ముందుగానే సమకూర్చుకోని సంబరాలు జరుపుకున్నారు. కొత్త సంవత్సర వేడుకల పేరుతో వేలాది రూపాయలు ఖర్చు నీళ్ళలా ఖర్చు చేసేందుకు ప్రధానంగా యువత వెనుకాడడం లేదు. స్నేహితులు బృందాలుగా ఏర్పడి పార్టీలు జరుపుకున్నారు. సంబరాల్లో మత్తుకోసం మద్యం విక్రయాలు భారీగా జరిగాయి. కొందరు అర్ధరాత్రి కట్ చేయడానికి, మరికొందరు 2018 జనవరి ఒకటిన కేక్‌లను కట్ చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. పరిగిలోని బేకరిల వద్ద యువకులు గుంపులు, గుంప్పులుగా కనిపించారు.

మహిళలు వృత్తినైపుణ్యతతో
ఆర్థికాభివృద్ధి సాధించాలి: ఎస్పీ అన్నపూర్ణ

పరిగి: మహిళలు వృత్తినైపుణ్యతలపై అభివృద్ధి చెంది ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా ఎస్పీ అన్నపూర్ణ అన్నారు. బ్యాంకర్ల గ్రామీణ-ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ మరియు శ్రీసత్యసాయి బుక్స్, పబ్లికేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో 45 రోజులుగా మహిళలకు కుట్టుమిషన్ ఇచ్చిన శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అథితిగా పాల్గొన్నారు. శిక్షణ పొందిన 50 మంది మహిళలకు ధ్రువీకరణ పత్రాలు, కట్టుమిషన్లును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించగలరని, కుట్టు శిక్షణ పొందిన మహిళలంతా ఆర్థికంగా రాణించి సమాజానికి ఆదర్శప్రాయులు నిలవాలని సూచించారు.



ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎస్పీ

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



సహాయం అందజేస్తున్న సంఘం నాయకులు

పరిగి: కులకచర్ల మండలం ముజాహిద్‌పూర్‌లో ఆత్మహత్యకు పాల్పడిన డీలర్ సేవ్యానాయక్ కుటుంబానికి జిల్లా రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జూకరెడ్డి, గౌరవ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పులింగ వెంకటేష్, పరిగి మండల అధ్యక్షుడు బి.రాంజు, సంఘం నాయకులు రాజు, రథన్ సింగ్, వెంకట్‌నాయక్, అర్జున్‌గౌడ్, రాములు, తదితరులు కలసి నగదు ఆర్థిక సహాయం అందజేశారు. సేవ్య కుటుంబానికి వెన్నంటి ఉంటామని తెలిపారు. ఆత్మహత్యకు పాల్పడ్డ సేవ్య నాయక్ అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం పటేల్ చెరువు తండాలో జరిగాయి.

'పద్మశాలీలు సంఘటితమై హక్కులు సాధించుకోవాలి'

పరిగి: పద్మశాలిలంతా సంఘటితమై హక్కుల సాధన కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పద్మశాలి సంఘం జిల్లా అద్యక్షుడు సంపత్‌కుమార్, పరిగి శాఖ అధ్యక్షుడు నన్న రామస్వామి అన్నారు. ఆదివారం పరిగిలోని పద్మశాలి సంఘం కార్యాయలంలో 2018-క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పరిగికి చెందిన విజయ్‌కుమార్ కూతురు హిమజ డెంటల్ సర్జరీలో పట్టభద్రురాలిగా పొందిన సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అన్ని కూలాల్లో మాదిరిగా పద్మశాలిలు రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి రామస్వామి, మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలిగా అల్వాల బాలమాణి, గౌరవ అధ్యక్షుడు ఇస్నగారి అవధూత, సంఘం నాయకులు పండాల సురేష్, గుర్రపు రాజ్‌కుమార్, తార్ల నారాయణ, శ్రీశైలం, బాలస్వామి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ విడుదల చేస్తున్న సంఘం నాయకులు

రాయితీ స్ప్రింక్లర్ల పంపిణీ

దోమ: ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న డ్రిప్ పరికరాలను ఉపయోగించి సాగు నీటిని పొదుపుగా వాడుకోవాలని ఏఈవో దుర్గప్రపన్న తెలిపారు. ఆదివారం దోమ వ్యవసాయ కార్యాలయంలో రైతులకు ఆమె స్ప్రింక్లర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బోరుబావుల ద్వారా సాగు చేపట్టే రైతులు ప్రభుత్వం రాయితీ స్ప్రింక్లర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తక్కువ నీటీ వసతి కల రైతులు కూడా వీటి సహాయంతో ఎక్కువ సాగు విస్థీర్ణం చేపట్టవచ్చున్నారు.



దోమ వ్యవసాయ కార్యాలయంలో రైతులకు స్పింక్లర్లు పంపిణీ చేస్తున్న ఎఈవో దుర్గప్రసన్న

ఆర్యవైశ్య సంఘం కార్యవర్గం ప్రమాణస్వీకారం

పరిగి: ఆర్యవైశ్య సంఘం పరిగి శాఖ అధ్యక్ష,కార్యదర్శులుగా ఎన్నికైన ఎస్.రామేశ్, ఎదిరె కృష్ణలతోపాటు, మిగతా కార్యవర్గ సభ్యులు ఆదివారం పరిగిలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.రామేశ్, ఎదిరె కృష్ణ మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఆర్యవైశ్యులు వ్యాపారరంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించేలా సంఘం పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బాలేశ్వర్‌గుప్త, సంఘం నాయకులు వెంకటేశ్, రాజు పాల్గొన్నారు.

'రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం'

పూడూరు: రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాకంచర్ల మాజీ సర్పంచ్ జె.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాకంచర్లలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నేటి నుంచి ప్రభుత్వం రైతాంగానికి నూతన సంవత్సర కానుకగా వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అమలు చేస్తుందన్నారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరాతో రైతులకు మంచికాలం వచ్చిందన్నారు. బోరుబావుల ద్వారా సాగు చేపట్టే రైతులకు ఇది వరం లాంటిదన్నారు. తెలంగాణ వస్తే చీకటే అన్న నాయకుల మాటలకు దీటుగా నేడు సీఎం కేసీఆర్ గృహ సముదాయలతో పాటు వ్యవసాయానికి నిరతంర విద్యుత్ సరఫరా చేస్తు ప్రజల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు.

విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

కొడంగల్: ఆధునిక సమాజంలో కంప్యూటర్ పరిజ్ఞానం విద్యార్థులకు ఎంతో అవసరపడుతుందని అనూస్ కంప్యూటర్ నిర్వహకులు పద్మనాభారెడ్డి అన్నారు. 6 నెలల పాటు పీజీడీసీఏ, డీసీఏ తదితర కోర్సుల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు ఆదివారం స్థానిక కృష్ణవేణి పాఠశాలలో కంప్యూటర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ శిక్షకులు కుమార్, మదన్, మధుకర్ పాల్గొన్నారు.



కూలీల కొరతతో పొలాల్లోనే పత్తి

మార్కెట్ సౌకర్యం లేక దళారుల చేతుల్లో మోసపోతున్న రైతులు

దౌల్తాబాద్: ఖరీఫ్‌లో ఆశించిన మేర వర్షాలు కురవడంతో సాగు చేసిన పంటలు ఏపుగా పెరిగినా ఆశించిన మేర దిగుబడి అందడం లేదు. ఇందుకు తోడు పంట పొలాల్లో పత్తిని తీసేందుకు కూలీల కొరత రైతులను పట్టి పీడిస్తోంది. దీంతో కొంత మంది రైతులు పంట పొలాల్లోనే పత్తిని వదిలి పెట్టడంతో తెల్ల బంగారం నేల పాలవుతోంది. వర్షాభావంపైనే ఆధారపడి పంటలను సాగు చేసే అన్నదాతలు అధికంగా కందులు, పత్తిని సాగు చేస్తారు. పత్తి పంట సాగులో వేలాది రూపాయల పెట్టుబడులతో పంటను సాగు చేసినా చివరకు రైతులకు నిరాశే మిగిలింది. ఆశించిన మేర దిగుబడి రాకపోవడంతోపాటు విక్రయించేందుకు మార్కెట్ సౌకర్యం అందుబాటులో లేక మధ్య దళారులను ఆశ్రయించి మోసానికి గురవుతున్నారు. గతేడాది కంటే ప్రస్తుతం మద్ధతు ధర లభించినా సాగు, పెట్టుబడులకే సరిపోతుందని వాపోతున్నారు. కంది పంట సీజన్ ప్రారంభం కావడంతో కూలీలు ఎక్కువగా కంది పంటల నూర్పిడికి వెళ్లడంతో పత్తి పంటపై ప్రభావం చూపుతుంది. కంది నూర్పిడి కోసం ప్రతి రోజూ రూ.200కుపైగా కూలీలకు రావడంతో పత్తిని తీసేందుకు కూలీలు ఆసక్తిని కనబర్చడం లేదు.



మధ్య దళారులతో నష్టం..

ఆరుగాలం కష్టించి పండించిన పంటలను విక్రయించేందుకు మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో రైతులు తీవ్ర నష్టానికి గురవుతున్నారు. ఇదే ఆసరాగా చేసుకున్న మధ్య దళారులు గ్రామాల్లో పాగా వేసి పత్తి విక్రయాలను కొనసాగిస్తున్నారు. మార్కెట్‌లో క్వింటాలుకు రూ.5వేలకు పైగా మద్దతు ధర పలకగా గ్రామాల్లో రూ.4,500 నుంచి రూ.4,600 వరకు కొనుగోలు చేస్తున్నారు. ఇందుకు తోడు తూకాల్లో మోసంతో రైతులను నట్టేటా ముంచుతున్నారు. ప్రధానంగా మండల పరిధిలోని దేవరఫస్లాబాద్, గోకఫస్లాబాద్, చంద్రకల్, ఈర్లపల్లి, బాలంపేట్, నీటూర్ తదితర గ్రామాల్లో పత్తి పంటను సాగు చేశారు. దీంతో ప్రతి రోజూ ఆయా గ్రామాల నుంచి మధ్య దళారులు పత్తి విక్రయాలతో లారీల్లో షాద్‌నగర్, గుంటూర్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

మార్కెట్ సౌకర్యం కల్పించాలి



అధికంగా పండించే పత్తి పంట విక్రయాల కోసం మార్కెట్ సౌకర్యాన్ని కల్పించాలి. ప్రస్తుతం మార్కెట్ సౌకర్యం లేక ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఆలస్యం కావడంతో గ్రామాల్లో మధ్య దళారులకు విక్రయిస్తూ నష్టపోతున్నాం. కందుల కొనుగోలు కేంద్రాలతోపాటు పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరను ప్రకటించాలి.

- కుంద్రు నర్సిములు, దౌల్తాబాద్

పట్టి పీడిస్తున్న కూలీల కొరత



పత్తి పంట సీజన్ ప్రారంభం నుంచి కూలీల కొరత పట్టిపీడించడంతో పంట పొలాల్లో పత్తిని తీయడంలో ఇబ్బందులకు గురవుతున్నాం. ప్రస్తుతం కంది సీజన్ ఉండటంతో కూలీలు పత్తిని తీసేందుకు ఆసక్తిని కనబర్చడం లేదు. కొంత మంది కూలీలు వస్తున్నా సగం పత్తి పంట పొలాల్లోనే ఉండటంతో నష్టానికి దారి తీస్తుంది.

- పాండునాయక్, దేవరఫస్లాబాద్

లక్ష ఎకరాలకు సాగు నీరు ఏమైంది ?

నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కిష్టప్ప



ఈర్లపల్లిలో ఎన్నుకోబడిన టీజేఏసీ కమిటీ సభ్యులు

దౌల్తాబాద్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కొడంగల్ నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగు నీరు అందుబాటులోకి వస్తుందని చెప్పిన కేసీఆర్ లక్ష ఎకరాల సాగు నీరు ఎక్కడ అని టీజేఏసీ నియోజకవర్గ చైర్మన్ అంగడిరైచూర్ కిష్టప్ప అన్నారు. ఆదివారం మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో నూతన టీజేఏసీ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ చైర్మన్‌గా శ్రీనివాస్, చైర్మన్‌గా గోపాల్, కన్వీనర్‌గా గోపాల్, ఖాజపాష, రాజు, శ్రీకాంత్, సమీర్, అంబరేశ్, శేఖర్, పాండు తదితరులు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గం పంట పొలాల సాగు లేక బీడు భూములుగా మిగిలిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతానికి కృష్ణా నీరు అందుతుందని ప్రజలు ఆశించినా ఫలితం కనబడటం లేదన్నారు. ఈ సందర్భంగా టీజేఏసీ నాయకులు పులేందర్‌గౌడ్, చంద్రప్ప, బసంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర స్వాగత వేడుకలు

కొడంగల్‌రూరల్: నూతన సంవత్సరం స్వాగత వేడుకలకు యువత ఆసక్తిని కనబరుస్తున్నారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి కేక్‌లను కట్ చేసి స్వీట్లను పంచుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. దీంతో పట్టణంలోని పలు బేకరీల్లో కేక్‌లను కొనుగోలు చేసేందుకు ప్రజలు బారులు తీరారు. గత సంవత్సరం మధురానుభూతుల జ్ఞాపకాలను పంచుకుంటూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. యువత గుంపులు, గుంపులుగా ఏర్పడి కేక్‌లతో పాటు మద్యం సేవిస్తూ 31 డిసెంబర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. 2017 సంవత్సరం చివరి రోజు ఆదివారం కావడంతో మాంసహారం, మద్యం సేవించేందుకు ఆసక్తి కనబర్చారు. 2018 జనవరి 1 సోమవారం ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలకు సెలవులు ఉండటంతో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఏటీయంలలో డబ్బులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



అమ్మేందుకు సిద్ధంగా ఉంచిన కేక్‌లు

లయన్స్‌క్లబ్ సేవలను విస్తరించాలి : జోనల్ చైర్మన్ ప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న లయన్స్‌క్లబ్ చైర్మన్

కొడంగల్: లయన్స్‌క్లబ్ ద్వారా సామాజిక సేవలతో మరింత విస్తరించేందుకు కృషి చేయాలని లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ ప్రసాద్, రీజనల్ చైర్మన్ సాయికృష్ణ, మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక రాఘవేంద్ర ఫంక్షన్ హాలులో నిర్వహించిన జోనల్ అడ్వయిజరీ సమావేశంలో లయన్స్‌క్లబ్ నిర్వహణ తదితర వాటిపై సలహాలు, సూచనలు చేశారు. కొడంగల్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం, సామాజిక కార్యక్రమాలతో మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గతంలో జరిగిన సామాజిక సేవల కంటే పేద ప్రజలకు మరింత సేవలు అందించేందుకు లయన్స్‌క్లబ్ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. సమావేశంలో లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ముద్దప్ప దేశ్‌ముఖ్, వెంకట్‌రెడ్డి, టీ.రాములు, సోమాజీ, దాసప్ప యాదవ్, మురారి, ప్రభాకర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బాలప్ప, రామకృష్ణయాదవ్, చల్లాదామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పడిపూజ



అన్నారంలో పూజ చేస్తున్న దృశ్యం

కొడంగల్: మండల పరిధిలోని అన్నారం గ్రామంలో నాగేంద్రమ్మ స్వగృహంలో ఆదివారం మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి భక్తి పాటలను ఆలపిస్తూ భజన కార్యక్రమాలతో అయ్యప్పనామస్మరణతో పూజలు చేశారు. దీంతో పాటు కొడంగల్ పట్టణంలోని ప్రసాద్ స్వామి ఇంట్లో పడి పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. పూజా కార్యక్రమాల్లో పట్టణ స్వాములతో పాటు కర్నాటక, హైదరాబాద్, సేడం, తాండూర్ తదితర ప్రాంతాలకు చెందిన అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సర్పంచ్

కొడంగల్: ఐక్యమత్యంతో కలిసి ఉంటూ సంఘం అభివృద్ధికి దృష్టి సారించాలని సర్పంచ్ వెంకట్‌రెడ్డి, సంఘంనాయకులు కోరారు. ఆదివారం స్థానిక ఆలయంలో నీలి కుల సంఘం 2018 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం నాయకులు పలు సమస్యలపై సర్పంచ్‌కు వివరించారు. విద్య, ఉద్యోగాల్లో రాణించేందుకు సంఘం సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు దుబ్బస్ కిష్టయ్య, నారాయణ, నాగు, ఆనంద్ పాల్గొన్నారు.

'కేసీఆర్ రైతు పక్షపాతి'



మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

బొంరాస్‌పేట్: ముఖ్యమంత్రి కేసీఆర్ అడగకుండానే రైతులకు 24 గంటల పాటు నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తూ రైతు పక్షాపాతిగా రైతులను ఆదుకుంటున్నారని మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రైతులు అప్పుల బారిన పడకుండా సాగును పెంచేందుకు ఖరీఫ్ నుంచి ఎకరాకు రూ.4వేల చొప్పున రెండు పంటలకు మొత్తం రూ.8 వేలు అందించనున్నట్లు వివరించారు. సమావేశంలో యాదగిరి, రామకృష్ణయాదవ్, శేఖర్‌గౌడ్, రమణారెడ్డి, ధర్మేందర్ పాల్గొన్నారు.

వికారాబాద్



మోమిన్‌కలాన్‌లో వింత దూడ జననం

ధారూరు : మండల పరిధిలోని మోమిన్‌కలాన్ గ్రామంలో గేదెకు వింత దూడ జన్మించి వెంటనే మృతి చెందింది. ఈ సంఘటన శనివారం రాత్రి జరిగింది. మాణెయ్య గేదెకు వింత దూడ జన్మించింది. ఈ దూడకు రెండు తలలు, నాలుగు కళ్లు, నాలుగు చెవులు, ఆరుకాళ్లు ఉన్నాయి. వినాయకుని ఆకారం పోలి ఉందని స్థానికులు చర్చించుకున్నారు. కాగా దూడ పుట్టిన కొద్దిసేపటికే మృతి చెందింది.

నిలిచిన 104 సేవలు

- నెలరోజులుగా గ్రామస్థుల ఎదురుచూపులు
- పట్టించుకోని జిల్లా అధికారులు

మోమిన్‌పేట : గ్రామీణ ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం 104 వాహనం ద్వారా సేవలను అందించడానికి గత కొన్ని సంవత్సరాల నుంచి కొనసాగిస్తుంది. 104 సేవలు మోమిన్‌పేట మండలంలో గత నెల రోజులుగా నిలిచిపోయాయి. 104 వాహనం బ్రేక్ ఫెయిల్ కావడంతో మోమిన్‌పేట ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిలిపివేశారు. దీంతో గ్రామస్థులకు అందించాల్సిన 104 వైద్య సేవలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. గ్రామాల్లో 104 వాహనం ద్వారా బీపీ, షుగర్ రక్త నమూనా పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షలు నిర్వహించకపోవడం వల్ల గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. బీపీ, షుగర్ మందు మాత్రలు ఇంటి వద్ద లేక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తూ అనేక అవస్థలకు గురవుతున్నారు. వృద్ధులు, వయోజనులు 104 సేవలపై నమ్మకం పెంచుకున్నప్పటికీ నెల రోజులుగా నిలిచిపోవడం వల్ల అయోమయం వ్యక్తం చేస్తున్నారు. 104 వాహనం మరమ్మతులకు గురైన విషయం జిల్లా, మండల స్థాయి అధికారులకు తెలిసినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో 104 వాహనం దశల వారీగా మరమ్మతులకు గురవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడమే శాపంగా మారుతుందని పలువురు పేర్కొంటున్నారు. ప్రతి నిత్యం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన వారంతా వాహనం ఉన్నప్పటికీ సేవలు ఎందుకు ఇవ్వడం లేదని అడిగినా సరైన సమాధానం చెప్పకుండా ఆసుపత్రి సిబ్బంది దాట వేస్తున్నారు. ఏది ఏమైనా 104 వాహన సేవలను గ్రామస్థులకు వెంటనే అందేవిధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



ప్రభుత్వ ఆసుపత్రిలో నిలిచి ఉన్న 104 వాహనం

అయ్యప్ప పడిపూజ



అయ్యప్ప స్వామికి పుష్పాలంకరణ చేస్తున్న భక్తులు

మోమిన్‌పేట : అయ్యప్ప స్వామి పడిపూజను మోమిన్‌పేట మండల కేంద్రంలో ఆదివారం భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామి భక్తులు ఘనంగా నిర్వహించారు. మోమిన్‌పేట గ్రామానికి చెందిన విఠల్‌రెడ్డి కుటుంబం రాఘవేందర్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడి పూజ చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అయ్యప్ప స్వామి పడి మెట్లను అలంకరించి వివిధ రకాల జ్యోతులను వెలిగించారు. అయ్యప్పస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి పుష్పాలంకరణ చేపట్టారు. వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక పూజలు భక్తులు చేశారు. అయ్యప్ప స్వామి భక్తులు ఆట పాటలతో అలరించారు. నృత్యాలు చేస్తూ పలువురిని ఆకట్టుకున్నారు. స్వామి వారికి భక్తి శ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. పూజకు అయ్యప్ప స్వాములతో పాటు గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అయ్యప్ప స్వాములకు బీక్ష నిర్వహించారు.

'అంబేద్కర్ అడుగుజాడల్లో యువత నడుచుకోవాలి'



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అశోక్

మోమిన్‌పేట : అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి వ్యక్తి నడుచుకోవాలని ఎన్కతల గ్రామ సర్పంచ్ లక్ష్మి శ్రీరాములు పేర్కొన్నారు. ఆదివారం నిత్య మాలలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి ఆ గ్రామానికి చెందిన ఎం.అశోక్ పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు ఎంతో అభినందనీయమన్నారు. సమాజ శ్రేయస్సు కోసం అంబేద్కర్ రాజ్యాంగ రూపంలో దేశ ప్రజలకు గొప్ప శక్తిని అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనంతయ్య, బుద్ధ విజ్ఞాన కేంద్రం అధ్యక్షుడు నర్సింములు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మల్లేశం, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ఆత్మశుద్ధి



వీరాంజనేయస్వామి ఆలయ సమీపంలో నిర్వహిస్తున్న రుద్రాభిషేకం

వికారాబాద్ అర్బన్ : సృష్టిలోని ప్రతి అంశాన్ని భగవంతుడికి అనుసంధానం చేయడం వలన మనిషిలో పవిత్రత ఏర్పడి, సత్ఫాలితాలు కలుగుతాయని ఆధ్యాత్మిక సేవా మండలి ప్రతినిధి బోగేష్ పంతులు అన్నారు. ఆదివారం హిట్స్ కళాశాల దగ్గరలోని శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక రుద్రాభిషేకంలో ఆయన ప్రసంగించారు. గత ఏడు సంవత్సరాలుగా వికారాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న నిత్య రుద్రాభిషేక కార్యక్రమాలను 500 కేంద్రాల్లో జరిపినట్లు, కాశీ నుంచి తెచ్చిన శివలింగానికి పూజలు జరపడం జరిగిందని తెలిపారు. సమితి ప్రతినిధి ప్యాట మల్లేశం మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి ఆధ్యాత్మిక విలువలను అందించిందని, ప్రపంచం యావత్తు భారతీయ విలువలను పాటించే రోజు వస్తుందని అన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనం చేసుకోవడం జీవిత లక్ష్యంగా పెద్దలు దేశ యాత్రలు చేసేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో రవిపంతులు, విక్రం, రమేష్, లాల్‌రెడ్డి, లక్ష్మణ్, గిరీష్, సంతోష, శేఖర్, సత్యం, సర్పంచ్ దయాకర్, ఎంపీటీసీ, సురేందర్, నర్సింగ్‌షా, బీమాచారి పంతులు, కుంచం సురేష్, మోనిగారి వాసు, పార్వతయ్య స్వామి, రాఘవేందర్, అయ్యప్ప దీక్ష దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆత్మలింగం, కజ్జం రాంచంద్రయ్యలు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

నవాబుపేట మండల అధ్యక్షుడు చిట్టెపు మల్లారెడ్డి

నవాబుపేట : కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టెపు మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో ఏఐసీసీ అధ్యక్షురాలుగా రాహుల్‌గాంధీ నియమాకమైన కాంగ్రెస్ పార్టీ గాలులు విస్తున్నాయన్నారు. ఆర్కతల, ఎక్‌మామిడి గ్రామాల నుంచి వార్డు సభ్యులు, టీఆర్ఎస్ కార్యకర్తలు వంద మందికి పైగా మాజీ హోంశాఖ మంత్రి సబితారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. అన్ని గ్రామాల్లో గ్రామ కమిటీలు వేసి జెండాలను ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎక్బాల్, బాల్‌రెడ్డి, మండల నాయకులు ప్రభాకర్, దేవయ్య, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



సబితారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన టీఆర్ఎస్ నాయకులు

నూతన సంవత్సర వేడుకలకు కేక్‌ల గిరాకీ

ధారూరు : 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ఆదివారం రాత్రి ప్రజలు కేక్‌లను కొనుగోలుచేసి తీసుకెళ్లారు. మండల కేంద్రంలో కేక్‌ల దుకాణాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి వ్యాపారులు విక్రయాలు జరిపారు. మూడు దుకాణాల్లో ఆదివారం రాత్రి ఆయా గ్రామాల్లో యువతీ, యువకులు అర్ధరాత్రి తర్వాత నూతన సంవత్సర వేడుకలను కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పాలశీతలీకరణ పునః ప్రారంభించాలని
టీడీపీ సంతకాల సేకరణ



సంతకాల సేకరణ చేస్తున్న టీడీపీ నాయకులు

మోమిన్‌పేట : పాలశీతలీకరణ కేంద్రం పునఃప్రారంభించాలని కోరుతూ టీడీపీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమానికి ఆ పార్టీ నాయకులు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఆదివారం ఇజ్రాచిట్టంపల్లి, పల్లెగుట్టతండా, సయ్యద్ అలీపూర్‌లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు సిరాజోద్దీన్ మాట్లాడుతూ పశుకాపరులకు పాలశీతలీకరణ కేంద్రం పునఃప్రారంభించడంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శివకుమార్, విజయ్‌కుమార్, గోపి, తాజోద్దీన్‌లు పాల్గొన్నారు.


రెడ్డిల హక్కులు సాధించేవరకు పోరాటం

నవాబుపేట : రెడ్డిల హక్కులు సాధంచుకోవడానికి రెడ్డి జాగృతి సంస్థ ఎనలేని కృషి చేస్తుందని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు పోలీస్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రెడ్డి జాగృతి మండల కమిటీ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలలో రిజర్వేషన్లు రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. జనవరి 28న హైదరాబాద్‌లో రెడ్డి జాగృతి గర్జన సభ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగృతి సంఘం నాయకులు సామల కృష్ణారెడ్డి, మాణిక్‌రెడ్డి, భీంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రెడ్డి జాగృతి సభకు హాజరైన రెడ్డి సంఘం సభ్యులు

పవర్ ఫుల్



» 24/7 విద్యుత్ » నేటినుంచి వ్యవసాయానికి సరఫరా » రైతన్నలకు కరెంట్ కష్టాలు దూరం

» ఆటోస్టార్టర్లు తొలగించాలి » నీటి వృథాకు చెక్ పెట్టాలి » అప్పుడే ప్రభుత్వ సంకల్పం సాకారం

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)/ తాండూరు: ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న నిరంతర విద్యుత్ సరఫరా నేటి నుంచి అమల్లోకి వచ్చింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా కొనసాగుతున్న వికారాబాద్ జిల్లా వాసులకు నిరంతర విద్యుత్ సరఫరాతో ఎంతో ప్రయోజనం కలుగనుంది. సాగునీటి వనరులు అంతగా లేని జిల్లాలో అధిక శాతం రైతులు ఎక్కువగా బోరు బావులపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. ఇలాంటి రైతులు 24 గంటల కరెంట్ సరఫరాతో లాభపడనున్నారు. వ్యవసాయానికి ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, అవసరం ఉన్న మేరకే విద్యుత్‌ను వినియోగిస్తే ఏ ఇబ్బందీ ఉండదు. అవసరం లేకున్నా ఇష్టానుసారంగా విద్యుత్‌ను వినియోగిస్తే మాత్రం భూగర్భ జలాలు అడుగంటి వేసవి కంటే ముందే నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం పొంచి ఉందనే అంశాన్ని విస్మరించవద్దని విద్యుత్, భూగర్భ జల శాఖల అధికారులు హెచ్చరిస్తున్నారు.

వ్యవసాయమే ప్రధాన జీవనోపాధిగా ఉన్న వికారాబాద్ జిల్లాకు ప్రభుత్వం తీసుకున్న నిరంతర విద్యుత్ సరఫరా నిర్ణయం వరంగా మారనుంది. 24 గంటల విద్యుత్ సరఫరాతో ఇంత కాలం అన్నదాతలు ఎదుర్కొంటున్న కరెంట్ కష్టాలు పూర్తిగా తీరబోతున్నాయి. కరెంట్ సక్రమంగా సరఫరా కాక పంటలు ఎండిపోవడమనే సమస్య ఇక ఉత్పన్నం కాకుండా ఉండేలా టీఎస్ఎస్‌పీడీసీఎల్ వికారాబాద్ సర్కిల్ చర్యలు చేపట్టింది. ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటల కరెంట్ సరఫరా చేస్తామన్న సీఎం కేసీఆర్ ఆదేశాలు కార్యరూపం దాల్చే విధంగా ఆదివారం అర్ధరాత్రి నుంచి వికారాబాద్ జిల్లాలో 24 గంటల విద్యుత్ సరఫరాకు శ్రీకారం చుట్టారు. నిరంతర విద్యుత్ సరఫరాతో పెరగనున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. జిల్లాలోని 18 మండలాల్లో 65 విద్యుత్ సబ్ స్టేషన్లు ఉన్నాయి. 220/132 కేవీ సబ్ స్టేషన్లు 2 ఉండగా, 132/33 కేవీ సబ్ స్టేషన్లు 5, 33/11 కేవీ సబ్ స్టేషన్లు 58, ఫీడర్లు 242 ఉన్నాయి. ప్రస్తుతం రోజుకు 90 నుంచి 95 మిలియన్ యూనిట్ల వరకు కరెంట్ వినియోగం కాగా, నిరంతర సరఫరాతో ఈ వినియోగం రోజుకు 140 మిలియన్ యూనిట్ల వరకు పెరిగే అవకాశం ఉంది. జిల్లాలో 24 గంటల పాటు కరెంట్ సరఫరా చేసేందుకు వీలుగా విద్యుత్ శాఖ అధికారులు కొత్తగా పలు విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం పనులు వేగవంతం చేశారు. జిల్లాలో డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా మెరుగు పరచుకునేందుకు అధికారులు ఇది వరకే కార్యాచరణ రూపొందించారు. రూ.48.4 కోట్లతో కొత్తగా 22 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నారు. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో భూగర్భ జలాలు కొంత పెంపొంది బోర్లలో నీటి మట్టాలు పెరిగాయి. ఫలితంగా ఈసారి రబీలో బోర్ల కింద పంటల సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు ఉన్నాయి. 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాతో పంటల సాగు విస్తీర్ణం పెరగనుంది. జిల్లాలో మొత్తం 2,60,460 విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వాటిలో 55,061 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. రబీ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 35 వేల హెక్టార్లలో వివిధ పంటలు సాగవుతున్నాయి. వ్యవసాయమే ప్రధాన జీవనోపాధి కలిగిన వికారాబాద్ జిల్లాలో పేరుకు ప్రాజెక్టులు, చెరువులు ఉన్నా.. వాటి ఆయకట్టులో సగానికి కూడా నీరందించలేని దైన్య స్థితిలో ఉన్నాయి. రైతులు అధికంగా బోర్లు, బావులపై ఆధార పడి పంటలు సాగు చేస్తున్నారు.

దూరమవనున్న రాత్రి కష్టాలు..

రైతులకు రాత్రి వేళ్లలో కష్టాలు తొలగనున్నాయి. రైతులు సమయం ఉన్నప్పుడు పొలానికి వెళ్లి నీటిని పొలాలకు పారించవచ్చే అవకాశం ఏర్పడుతోంది. ఇప్పటి వరకు వ్యవసాయానికి రాత్రి వేళలోనే ఎక్కువ సమయం కరెంట్ సరఫరా చేసేవారు. తమ పంట పొలాలకు బోర్ల నుంచి నీరు పారించుకునేందుకు రైతులు రాత్రి వేళల్లో తమ పొలాల వద్దనే గడపాల్సి వచ్చేది. రాత్రి వేళల్లో పొలాల వద్ద ఉన్నప్పుడు ప్రమాదవశాత్తు తేలు, పాము కాటుకు గురై రైతులు ప్రాణాలు కోల్పోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం గృహ, వాణిజ్య, పారిశ్రామిక అవసరాలకు కోతలు లేకుండా కరెంట్ సరఫరా చేస్తున్నారు. వ్యవసాయానికి ప్రస్తుతం చేస్తున్న తొమ్మిది గంటల కరెంట్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని నిర్ణయించారు.

ఆటో స్టార్టర్లతో ఇబ్బందులు..

వ్యవసాయ బోర్లకు బిగించుకున్న ఆటోమెటిక్ స్టార్టర్లను రైతులే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. తమ పంపుసెట్లకు యథేచ్ఛగా ఆటోమెటిక్ స్టార్టర్లను వినియోగిస్తూనే ఉన్నారు. వికారాబాద్ జిల్లాలో 55,061 వ్యవసాయ సర్వీసు కనెక్షన్లు ఉన్నాయి. ఈ కనెక్షన్లలో 95 శాతం వరకు ఆటోమెటిక్ స్టార్టర్లను రైతులు ఉపయోగిస్తున్నారు. వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తే కరెంట్ ఉన్నంత సేపు బావులు, బోరుబావుల్లో నుంచి నీటిని బయటకు పంపింగ్ చేస్తూనే ఉంటుంది. దీంతో అవసరం ఉన్నా లేకున్నా నీటి పంపింగ్ జరిగి నీరు వృథా కావడమే కాకుండా విద్యుత్ కూడా వృథా వినియోగమవుతుంది. ఫలితంగా విద్యుత్ వినియోగం అధికమై భారం పడనుంది. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరాతో సాధారణ సమయాల్లో వినియోగించే కరెంట్ కంటే 30 శాతం వరకు ఎక్కువ వినియోగమయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం రోజుకు తొమ్మిది మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగమవుతుండగా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరాతో నిర్దేశించిన లక్ష్యం కంటే మరో రెండు మిలియన్ల ఎక్కువ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగే అవకాశం ఉంది.

భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం...

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్న నిర్ణయంతో భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం పొంచి ఉంది. చాలా వరకు రైతులు బోర్లు, బావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. రోజుకు సరాసరి నాలుగు నుంచి ఆరు గంటల పాటు బోర్లు, బావుల నుంచి పంటలకు నీటిని వినియోగిస్తున్నారు. వ్యవసాయానికి 9 గంటల కరెంట్ వినియోగిస్తున్న ఈ పరిస్థితుల్లోనే భూగర్భ జలాల పరిస్థితి ఈ విధంగా ఉంటే సాగుకు 24 గంటల పాటు నిరంతరాయంగా సరఫరా చేస్తే భూగర్భ జలాలు మరింత వేగంగా అడుగంటిపోయే ప్రమాదం పొంచి ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించకుండా బోర్లు, బావుల్లోని నీటిని అడ్డూ అదుపు లేకుండా తోడేసే ప్రమాదం ఉంది.

ఆటోస్టార్టర్లు తొలగించుకోవాలి



ఆదివారం అర్ధరాత్రి నుంచి వ్యవసాయానికి ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయబోతున్నాం. నిరంతర విద్యుత్ సరఫరాతో రైతులు తమకు అవసరమైన సమయంలో పంప్‌సెట్లతో తమ పొలాలకు నీరు పారించుకునే అవకాశం కలుగుతుంది. నిరంతర కరెంట్ అని వృథా చేయొద్దు. తమ పంప్‌సెట్లకు అమర్చుకున్న ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలి. రైతులు నీటిని వృథాగా పోనీయకుండా తమ పొలాలకు ఎంత అవసరమో అంత వాడుకోవాలి.

- జానకీరాములు, ఎస్ఈ, టీఎస్ఎస్‌పీడీసీఎల్, వికారాబాద్

నయా.. జోష్

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్): పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కోటి ఆశలు.. శతకోటి ఆకాంక్షలతో కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు ఆదివారం ఉదయం నుంచే సన్నాహాలు చేసుకోవడం కనిపించింది. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ తదితర ప్రాంతాల్లో న్యూఈయర్ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. వేడుకల కోసం రిసార్ట్స్, ఫ్యామిలీ దాబాలను విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. కొనుగోలుదారులతో బేకరీలు, స్వీట్ షాపులు, బ్రేవరీస్ షాపులు నిండిపోయాయి. కొందరు తమ మిత్రులతో, సహచర ఉద్యోగులతో కలిసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలకగా, మరికొందరు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపారు. పర్యాటకుల తాకిడితో అనంతగిరి పర్యాటక కేంద్రం కళకళలాడింది. కొత్త ఏడాది వేడుకల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలపై ఎస్పీ అన్నపూర్ణ నిఘా ఉంచారు. యువకులు వాహనాలపై వేగంగా వెళుతూ విష్ యూ హాపీ న్యూ ఇయర్.. అంటూ తమలోని ఉత్సాహం వ్యక్తం చేశారు. కాగా, మద్యం దుకాణాలు, బేకరీ వ్యాపారులు ఆఫర్ల మీద ఆఫర్లు ప్రకటించారు. కేక్‌లు కొనుగోలు చేసిన వారికి కూల్ డ్రింక్ ఉచితంగా ఇచ్చారు. ఆదివారం సాయంత్రం నుంచి మద్యం దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.



కేకులను తీసుకెళ్తుతున్న యువతులు

విస్తృతంగా వాహన తనిఖీలు

న్యూఈయర్ వేడుకల్లో పాల్గొన్న యువతను నియంత్రించేందుకు పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేశారు. ఆదివారం రాత్రి ఎనిమిది గంటల నుంచి పోలీసులు రోడ్లపైన మొహరించారు.

పాలమూరు ఎత్తిపోతలతో సస్యశ్యామలం

» పరిగి సెగ్మెంట్‌లో 1.25 లక్షల ఎకరాలు సాగులోకి.. » కొత్త ఏడాది సంకల్పం సిద్ధించాలని ఆశిద్దాం..

పరిగి: జిల్లాలోని పరిగి నియోజకవర్గాన్ని ప్రభావితం చేసే ప్రధాన సమస్య సాగునీరు. ఈ ప్రాంతంలో సాగునీటి వనరులు లేక రైతులు పంటల సాగుకు వర్షం, బోర్ల ఆధారంగానే ఆధారపడాల్సి ఉంది. భౌగోళిక పరంగా పరిగి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని పరిగి, దోమ, కులకచర్ల, గండీడ్, పూడూరు మండలాల్లో దాదాపు రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణం కలిగి ఉంది. ఇందులో లక్షన్నర ఎకరాల విస్తీర్ణం పంటలకు అనువుగా వచ్చే భూమి ఉంది. ఇందులో నిజాంకాలంలో నిర్మించిన చెరువుల్లో పదిశాతం భూములు సాగునీరు అందాలి. ప్రస్తుతం పది శాతం కాదు, రెండుశాతం కూడా అందే పరిస్థితే లేదు. చెరువుల్లోకి నీరు చేరకపోతే పంటలు పండే పరిస్థితి లేదు. పూడికలతో కూడిపోవడం ద్వారా నిండిన రెండు నెలల్లోనే ఎండిపోతున్నాయి. ప్రస్తుతం ప్రధానంగా వర్షం, బోర్ల ద్వారానే పంటలను సాగు చేస్తున్నారు. పరిగి సబ్ డివిజన్‌లోని పరిగి, దోమ, కులకచర్ల, పూడూరు,(గండీడ్ ప్రస్తుతం పాలమూరులో ఉంది) మండలాల్లో ప్రస్తుతం 25 వేల వరకు ప్రస్తుతం బోరుబావులు పని చేస్తున్నాయి. నీళ్లు పడని బోర్లు దాదాపు లక్ష వరకు ఉంటాయి. జిల్లాలో బోర్లపై ఆధారపడుతున్న రైతులు కూడా పరిగి ప్రాంతంలోనే ఎక్కువ. ఈ బోర్ల ఆధారంగా దాదాపుగా 25 నుంచి 30 వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. బోర్లు లేకపోతే ఖరీఫ్‌లో వర్షాధారంగానే పంటలు సాగు చేస్తున్నారు. రబీలో 90 శాతం భూములు బీడులుగానే ఉంటాయి. దీన్ని బట్టి చూస్తే పరిగికి అంత్యంత ప్రధాన సమస్య కూడా సాగునీరే. పరిగికి సాగునీరు తీసుకరావడం సాధించుకుంటే వందశాతం సంపూర్ణ అభివృద్ధి జరిగినట్లే. స్వర్గీయ సీఎం వైఎస్ఆర్ హయాంలో ప్రతిపాదించిన చేవెళ్ళ-ప్రాణహిత ప్రాజక్టుకు ప్రతిపాదించిన ప్రాంతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాయే చివరిది. ఇందులో వికారాబాద్ జిల్లా పరిగి ఇంకా చివరగా ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం, టీఆర్ఎస్ ప్రభుత్వం చేవెళ్ళ-ప్రాణహితను డీజైను మార్చి సీఎం కేసీఆర్ జిల్లాకు పరిమితి చేసుకున్నారు. తెలంగాణ రిటైర్డు ఇంజనీర్ల ఫోరం ప్రతిపాదించిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును నిర్మిస్తే పరిగి నియోజవర్గం మరో ఉభయ గోదావరిలా కానుంది. ఈ ప్రాజెక్టు ద్వారా పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలోని 58 మండలాల్లోలోని పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా డిజైన్ చేశారు. అయితే ఒక్క పరిగి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో దాదాపుగా లక్షా 25 వేల ఎకరాల భూమికి సాగునీరు అందనుంది. ఈ ప్రాజెక్టు కూడా సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ఉన్నప్పటీ నుంచి ప్రతిపాదనలు కొనసాగుతూనే ఉన్నాయి. సీఎం కేసీఆర్ కూడా ఈ ప్రాజెక్టు నిర్మించి ఉమ్మడి జిల్లాకు సాగునీరు అందిస్తానని కూడా హామీ ఇచ్చారు. ప్రస్తుతం మొదట్లో రూపొందించిన ప్రతిపాదన కూకుండా డీజైన్ మార్చి దిండి వరకు పొడిగించారు. ప్రస్తుతం పరిగి ప్రాంతానికి సాగు నీరు అందించేందుకు అంతారం, కేపీ లక్ష్మీదేవిపల్లి దగ్గర రిజర్వాయర్లు నిర్మించాలని భావించారు. ఈ విషయంలో కూడా ప్రగతి కనిపించడం లేదు. ఒక వేళ ఈ ప్రాజెక్టు



నిర్మాణం పూర్తయితే లక్షా, 25 వేల ఎకరాల భూములు సాగులోకి వస్తాయి. పరిగికి పాలమూరు ఎత్తిపోతల పథకం వత్యాస దూరం కేవలం 60 కిలోమీటర్లే. ఇప్పటి వరకు ఈ జలాల గురించి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కూడా పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించారు. ఇప్పుడు ప్రజాప్రనిధులు పార్టీలకతీతంగా ఈ ప్రాజెక్టు ఏర్పాటు విషయంలో గట్టి డిమాండ్ చేయాల్సిన అవసరం ఉంది. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సాధించుకోవడం పెద్ద సమస్యనే కాదు. ఇప్పటికీప్పడు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి సవాల్‌గా పనులు చేపడితే 2018 చివరినాటి దాదాపు 80 శాతం పనులు పూర్తి చేయవచ్చు. 2019లో పరిగికి పాలమూరు ఎత్తిపోతల ద్వారా సాగునీరు తీసుకరావడంతో పరిగి సస్యశ్యామలం అయ్యేఅవకాశం ఉంది.

'డబుల్' జాప్యం

- నిర్మాణాల్లో గుత్తేదారుల నిర్లక్ష్యం
- జిల్లాలో నత్తనడకన సాగుతున్న పనులు
- పెరిగిన మెటీరియల్ ధరలు
- అసక్తి చూపని కాంట్రాక్టర్లు
- నేటికీ పూర్తి కాని గృహనిర్మాణాలు
- పలు చోట్ల స్థల వివాదాలతో ఆగిన పనులు
- వెక్కిరిస్తున్న శిలాఫలకాలు
- ఇళ్లకోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): తెలంగాణ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. 'డబుల్' నిర్మాణంలో ప్రభుత్వం నిర్ణయించిన ధర గుత్తేదార్లకు గిట్టుబాటు కాకపోవడం లేదు. దీంతో గృహనిర్మాణ పనులు ముందుకు సాగటం లేవు. ప్రభుత్వం యూనిట్ ధరను రూ. 5.04 లక్షలుగా నిర్ణయించింది. పెరిగిన మెటీరియల్ ధరల కారణంగా కాంట్రాక్టర్‌కు ఆసక్తి చూపడం లేదు. దీనికి తోడుగా 12 శాతం జీఎస్టీ భారం కావడంతో.. కాంట్రాక్టర్లు గృహాలను నిర్మించేందుకు వెనుకంజ చేస్తున్నారు. జిల్లాలో మంజూరైన గృహ నిర్మాణాలకు సంబంధించీ ఇప్పటికి పలు మార్లు టెండర్లు వేసినా.. ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుంది. యూనిట్ కాస్ట్ పెంచాలని గుత్తేదారులు కోరుతున్నారు. ఇండివిజియల్ నిర్మాణాలకు గిట్టుబాటు కాకపోవడంతో జీ ప్లస్ 2 నిర్మాణాలను చేపట్టేందుకు పలువురు గుత్తేదార్లు ముందుకు వస్తున్నారు. దీంతో కొన్ని చోట్ల పనులను ప్రారంభించడం జరిగింది. కానీ.. ఆ పనులు కూడా మూడగుల ముందుకు.. ఏడడుగుల వెనక్కీ అన్న విధంగా మారాయి. సొంతింటి కల సాకారం చేసుకునేందుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించినప్పటికీ గృహనిర్మాణాలు చేపట్టేందుకు గుత్తేదార్లు ముదుకు రావటం లేరు. ఇళ్లు లేని నిరుపేదల కోసం, వారి ఆత్మగౌరవం కోసం ప్రవేశ పెట్టిన పథకం ఆశించిన స్థాయిలో వేగవంతం కావటం లేవు. రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణాలకు కాలయాపన తప్ప కార్యరూపం కనిపించటం లేదు. పట్టించుకోవాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవటం లేదని ఆరోపిస్తున్నారు. జిల్లాలో రెండు పడకల గదుల నిర్మాణాలు మంజూరై దాదాపు రెండేళ్లు పూర్తవుతుంది. చాల చోట్ల గృహ నిర్మాణాలు ప్రారంభించ లేరు. కొన్ని చోట్ల భూకేటాయింపు కూడా జరగలేదు.

వెక్కిరిస్తున్న శిలాఫలకాలు

జిల్లాలో అంగు అర్భాటాల మధ్య డబుల్ బెడ్‌రూం నిర్మాణాలకు శంకుస్తాపనలు చేశారు. ప్రజా ప్రతినిధులు తిరిగి తొంగి చూడక పోవడంతో శిలాఫలకాలు విక్కిరిస్తున్నాయి. కొన్ని చోట్ల శిలాఫలకాలు కూడ కనిపించడం లేవు. డబుల్ కోసం గుర్తించిన స్థలాలు పలు చోట్ల వివాదాస్పదంగా ఉన్నాయి. షాబాద్ మండలం చెందనవెల్లిలో 20 డబుల్ గృహాలను నిర్మిచాలని నిర్ణయించారు. దీని కోసం రెండెకరాల స్థలాన్ని గుర్తించారు. మంత్రి మహేందర్‌రెడ్డి 2015 నవంబర్ 8వ తేదీనా డబుల్ నిర్మాణాల కోసం శంకుస్థాపన చేశాడు. కానీ.. ఆ స్థలం వివాదంలో ఉండటంతో పనులు ప్రారంభం కాలేవు. ప్రస్తుతం షాబాద్ మండల కేంద్రం ఆసుపత్రి వెనుకాల స్థలాన్ని ఎంపిక చేయడం జరిగింది. గండిపేట మండలం పుప్పాల గూడలో వేర్వేరు చోట్ల స్థలాలను గుర్తించారు. ఒక చోట ఎకరం, మరో చోట అర ఎకర స్థలాన్ని గుర్తించారు. మొత్తం 75 గృహాలను నిర్మించ తలపెట్టారు. కానీ.. స్థల వివాధం కారణంగా పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా మారాయి. బాలాపూర్-బాగ్‌లింగపల్లిలో 200 గృహాలను నిర్మించేందుకు గాను స్థలాన్ని గుర్తించారు. ఫీరం చెరువులో 96 గృహాలను నిర్మించేందుకు గాను 1.25 ఎకరాల భూమిని గుర్తించారు. అక్కడ భూమి గృహ నిర్మాణాలకు అనువుగా లేక పోవటంతో ఇంకా పనులు ప్రారంభించలేరు.



శిలాఫలకం

మొదటి విడతా 2005 గృహాలు

2015-16 సంవత్సరంలో రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, రాజేంద్రనగర్, షాద్‌నగర్, కల్వకుంట్ల నియోజక వర్గాలలో 132163 మంది నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. వీటి నిర్మాణం కోసం 106.12 ఎకరాలను గుర్తించారు. 57 గ్రామాల్లో స్థలాలను ఎంపిక చేయడం జరిగింది. 2005 గృహాలను మొదటి విడతగా మంజూరు చేశారు. అందులో 1220 గృహాలకు టెండర్లను పిలవగా 575 గృహాలకు మాత్రమే టెండర్ ఫైనలైంది. వాటిలో 365 గృహాలకు అగ్రిమెంట్ పూర్తి చేసుకుని పనులు ప్రారంభించారు. కానీ. ఇప్పటి వరకు ఒక్క గృహం కూడా పూర్తి కాలేదు.

నత్తనడకన పనులు

గండిపేట మండలం బైరాగిగడూలో 50 గృహాలు, యాచారం మండలం తక్కళ్ల పల్లిలో 100 గృహాలు, మంచాల మండలం లింగంపల్లిలో 100 గృహాలు, అబ్దుల్లాపూర్ మెట్ బండ రావిర్యాలలో 35 గృహాలు, బండ్ల గూడలోని కిస్మత్‌పూర్‌లో 60, శంకర్‌పల్లి మండలం జన్వాడలో 20 గృహాల పనులు ప్రారంభించడం జరిగింది. ఇందులో కొన్ని చోట్ల పనులు ఆగిపోగా మరికొన్ని చోట్ల నత్తనడకన సాగుతున్నాయి. అలేగే మరి కొన్ని చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయి. కొత్త సంవత్సరంలో కొంగొత్త ఆశలతో లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. ఈ సంవత్సరంలో నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి సొంతింటి కళను నెరవేర్చాలని కోరుతున్నారు.

రెండో విడతలో 6960 గృహాలు

2016-17 సంవత్సరంలో రంగారెడ్డి జిల్లాలోని ఆరు నియోజ వర్గాల్లో 6960 మంది డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నారు. చేవెళ్ల, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, రాజేంద్రనగర్, షాద్‌నగర్, కల్వకుంట్ల నియోజక వర్గాలలో 289.48 ఎకరాల భూమిని గృహ నిర్మాణాల కోసం గుర్తించారు. 154 గ్రామాల్లో స్థలాలను ఎంపిక చేయడం జరిగింది. మొత్తం 6261 గృహాలు మంజూరయ్యాయి. అందులో 2020 గృహాలకు టెండర్లను పిలవగా 575 గృహాలకు టెండర్లు ఒకే అయ్యాయి. వీటిలో 295 గృహాలకు అగ్రిమెంట్ పూర్తి చేయగా 85 గృహాలను ప్రారంభించారు. ఇంకా ఒక్కటి కూడా పూర్తి కాలేదు.

దరఖాస్తు చేసి రెండేళ్లు దాటింది



డబుల్ బెడ్‌రూం కోసం దరఖాస్తు చేసి రెండేళ్లు దాటింది. ఇప్పటి వరకు ఇళ్లు కేటాయించలేదు. గ్రామంలో స్థలాన్ని చూశారు. రెండేళ్ల కింద అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పనుల కోసం భూమి పూజ చేశారు. కానీ ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదు. అసలు ఇళ్లు కడతారో కట్టరో తెలియడం లేదు. మా గోడు పట్టించుకోవాలి.

-కె. యాదయ్య, తక్కళ్లపల్లి గ్రామం

ఇల్లు కోసం ఎదురు చూస్తున్నా



చాల కాలం నుంచి సొంతింటి కోసం కలలు గంటున్నాం కానీ.. ఆ కల నెరవేరేలా లేదు. డబుల్ బెడ్‌రూం కోసం దరఖాస్తు చేసుకున్నాను. ఇప్పటి వరకు మా మండలంలో ఎక్కడా కూడా డబుల్ బెడ్ రూంలు కట్టలేదు. నేను నా భర్త కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాము. మాకు ఇల్లు లేదు. డబుల్ బెడ్‌రూంలను త్వరగా నిర్మించి ఇవ్వాలి.

-కె. లక్ష్మమ్మ

ఇళ్ల కోసం లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు



ఏళ్ల తరబడి లబ్ధిదారులు రెండు పడక గదుల కోసం ఎదురు చూస్తున్నారు. రెండేళ్ల క్రితం ప్రారంభించిన ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు కనీసం జిల్లాలో ఒక్కరికి కూడా ఇళ్లు ఇవ్వక పోవటం విచారకరం. టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు కావడం లేదు.

-బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి

డబుల్ బెడ్ రూంలను త్వరగా నిర్మించాలి



డబుల్ బెడ్‌రూం ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి. నిరుపేదలు ఇళ్లకోసం వేచి చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల అలసత్వంతో గృహనిర్మాణాల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. పెరిగిన ధరలతో గుత్తేదారులు ముందుకు రావడం లేదు. వెంటనే యూనిట్ కాస్ట్ పెంచి త్వరగా పూర్తి చేయాలి.

-కాంగ్రెస్ పార్టీ యువ నేతరవికాంత్‌రెడ్డి

న్యూ ఇయర్..జోష్

- రిసార్ట్సులు, ఫాంహౌస్‌ల్లో సందడి
- ఊపందుకున్న మద్యం అమ్మకాలు
- శివారులో యువత హంగామ

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): న్యూ ఇయర్ వేడుకలను జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గత ఏడాది నోట్ల ప్రభావం కారణంగా కాస్త తగ్గినా.. ఈ సారి మాత్రం జోష్ ఊపందుకుంది. నగర శివారులోని రిసార్ట్సులు, క్లబ్బులు, ప్లబ్బులు హోరెత్తాయి. సినీ నటులు, పాప్ సింగర్స్‌తో నానా హంగామా చేశారు. టికెట్ ధరలు హాట్ కేకుల్లా అమ్ముడు పోయాయి. మద్యం అమ్మకాలు న్యూ ఇయర్‌కు ఒక రోజు ముందుగానే ఊపందుకున్నాయి. మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. అమ్మకాలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. మద్యం ప్రియులు బారులు తీరారు. మద్యం దుకాణాల వద్ద మటన్, చికెన్, పిష్ ప్రైలు, బిర్యాని ప్యాకెట్లు బాగా అమ్ముడు పోయాయి. హోటళ్లు, దాబాలు రద్దీగా మారాయి. బేకరీలు, స్వీట్ షాపులు కిటకిటలాడాయి. వివిధ రకాల డిజైన్లతో తయారు చేసిన కేక్‌లు విపరీతంగా అమ్ముడు పోయాయి. శివారులోని వైన్ షాపుల్లో అర్ధ రాత్రి 12 గంటల వరకు, బార్ షాపుల్లో ఒంటి గంట వరకు మద్యం అమ్మకాలు జరిపారు. మహేశ్వరంలోని మ్యాకరి రిసార్ట్సులో వేడుకలు అలరించాయి. అలాగే శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని నోవాటెల్ హోటల్‌లో ప్రైవేట్ సంస్థ నిర్వహించిన ఇవెంట్ అదిరిపోయింది. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మొయినాబాద్ మండలం మృగవని జింకల పార్కుతో పాటు డ్రీమ్‌వ్యాలీవ్, ఆగ్రోఫాం, వ్యవసాయ క్షేత్రాలు, ఫాంహౌస్‌ల్లో కొత్త సంవత్సర వేడుకలు హోరెత్తాయి. యువత సరికొత్త ఉత్సాహంతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పట్టణాలో అంక్షలు అధికంగా ఉండటంతో పల్లెల్లో యువత హంగామా చేశారు. కాలనీల్లో కొన్ని కుటుంబాలు కలిసి వేడకలను నిర్వహించుకున్నారు. పొలాల వద్ద ఓ వైపు చలి మంట కాపుతూనే మరో వైపు మందు విందులతో మజా చేశారు. కాలనీల్లో టెంట్లు వేసుకుని డీజేలు పెట్టుకుని ఎంజాయ్ చేశారు. భవనాలపై కూర్చుని మద్యం సేవించారు. పుల్లుగా మద్యం సేవించి కొత మంది యుకులు రోడ్లపైకి వచ్చేశారు. కేరింతలు కొడుతూ... టపాసులు పేల్చారు. స్వీట్లు తినిపించుకుని న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లాలోని పలు చోట్ల ఈవెంట్లను ఏర్పాటు చేశారు. ఈవెంట్లు జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటుచేశారు. అన్ని ఈవెంట్లు రాత్రి ఒంటి గంట వరకు మాత్రమే అనుమతించారు. ఔటర్ రింగ్ రోడ్డుపై ఆంక్షలు విధించారు.

ఉమ్మడి జిల్లాలో రూ.832 కోట్లతో బీటీ రోడ్లు

- రవాణశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్/ వికారాబాద్ ప్రతినిధి) : ఆర్అండ్‌బీ నిధుల ద్వారా ఉమ్మడి జిల్లాలో రూ.832 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి డాక్టర్ పి. మహేందర్‌రెడ్డి అన్నారు. కొత్త సంవత్సరంలో నూతన ఒరవడితో ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధికి పునరంకితమవుదామని పేర్కొన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని ఆయన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఏడాది చోటు చేసుకున్న లోటుపాట్లను సరిదిద్దుకుంటూ ముందకు సాగుదామని అన్నారు. కొత్త ఏడాదిలో రాజకీయాలకతీతంగా నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 1246 చెరువులను రూ.485 కోట్లతో మూడు విడతల్లో పునరుద్ధరించినట్లు తెలిపారు. నాల్గో విడతలో మరిన్ని చెరువుల పునరుద్ధరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో 24/7 విద్యుత్ సరఫరాతో 4 వేల పరిశ్రమలకు మేలు జరుగుతుందన్నారు. మరిన్ని పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణాలు, ప్రతీ నియోజక వర్గంలో ఏటా వేయి డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. 500 జనాభా కలిగిన గిరిజన తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రూ.2004 కోట్ల నిధులతో మిషన్ భగీరథ పనులు జరుగుతున్నాయని చెప్పారు. పనులను సకాలంలో పూర్తి చేసి అనుకున్న సమయంలో ఇంటింటికి నీటిని అందిస్తామన్నారు. ఉమ్మడి జిల్లాకు సాగు, తాగునీటిని అందించే ఏర్పాటు ముమ్మరంగా సాగుతున్నట్లు చెప్పారు. ఔటర్ రింగురోడ్డు లోపలి, బయట జీహెచ్ఎంసీ పరిధిలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలోని ప్రాంతాల ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్

రైతులకు రూ.40 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్ ఆదివారం అర్ధరాత్రి నుంచి ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న నిరంతర విద్యుత్ సరఫరా దేశానికే ఆదర్శం కానుందని ఆయన అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాతో వికారాబాద్ జిల్లాలో 2.42 లక్షల మందికి ప్రయోజనం కలుగనుండగా, 54 వేల మంది రైతులకు లాభం కలుగనుందని తెలిపారు. పంట పెట్టుబడుల కోసం రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచి లక్ష మంది రైతులకు ఒక్కో పంటకు ఎకరాకు రూ.4 వేల వంతున ఆర్థిక సహాయం అందించబోతున్నామన్నారు. ఏడాదిలో రెండు పంటలకు కలిసి ఎకరాకు పెట్టుబడుల కోసం రూ.8 వేలు అందించనున్నామని చెప్పారు. వ్యవసాయం దండగ కాదు, పండగ అనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు భరోసా కల్పించేలా సహాయక చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. పరాయి పాలనలో అభివృద్ధికి దూరంగా ఉన్న వికారాబాద్ జిల్లాలో మౌళిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. విద్యా, వైద్యం, రవాణా, కమ్యూనికేషన్ రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, ప్రతి వాడ వాడలో అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపడుతూ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఫించన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలతో పాటు కుల వృత్తుల అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. అందరి సహకారంతో బంగారు తెలంగాణ సాధించుకునే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

మంత్రి మహేందర్‌రెడ్డిని కలిసిన నాయకులు

తాండూరు: ఇటీవల కొన్ని పరిణామాలతో అసంతృప్తిగా ఉన్న 7వ వార్డు కౌన్సిలర్, డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింహులు ఆదివారం పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్ ఆధ్వర్యంలో మంత్రి మహేందర్‌రెడ్డిని కలిశారు. అసంతృప్తిలో ఉన్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా చిన్న పొరపాట్లను పట్టించుకోవద్దని నర్సింహులును సముదాయించారు. ఆయనతోపాటు పాషా ఖురేషి, ఫారుక్, సాధిక్, జలీల్ ఉన్నారు.



నూతన సంవత్సర వేడుకలకు ఏర్పాట్లు

తాండూరు: 2017 సంవత్సరానికి వీడ్కోలు పలికారు. అర్ధరాత్రి తర్వాత 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టనుండటంతో తాండూరులోని వివిధ బేకరీలు కేక్‌ల విక్రయాలతో సందడి నెలకొంది. ఆదివారం మధ్యాహ్నం నుంచే తాండూరులో నూతన సంవత్సర ఉత్సవ ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. అర్ధరాత్రి 12 గంటలకు చిన్నా పెద్ద తారతమ్య బేధం లేకుండా ఉత్సవాలను ఉల్లాస భరితంగా జరుపుకున్నారు. రకరకాల కలర్లు, వివిధ డిజైన్లతో తయారు చేసిన కేక్‌లను కొనుగోలు చేయడానికి పలువురు ఆసక్తి చూపారు. తాండూరు పట్టణంలోని బేకరీలో కొత్త సంవత్సరం పురస్కరించుకుని బంపర్ ఆఫర్లు పెట్టారు. కిలో కేక్ కొంటే 2.25 లీటర్ల కూల్ డ్రింక్స్ ఉచితం పెట్టడంతో పలువురు ఈ కేకును కొనుగోలు చేయడానికి పోటీ పడ్డారు. తాండూరు పట్టణంలో డిసెంబర్ 31 సాయంత్రం నుంచి ముగింపు వేడుకల సందడి నెలకొంది. వైన్స్, చికెన్, మటన్ షాపులు, నాన్‌వెజ్ హోటళ్ల వద్ద జనం రద్దీగా కనిపించారు. ఏడాది ముగింపు వేడుకలకు కొందరు కుటుంబ సభ్యులతో కలిసి టీవీ చూస్తూ ఎంజాయ్ చేయగా మరికొందరు మద్యం, మాంసం ఆహారంకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఈ ఏడాది కొత్త సంవత్సర ఉత్సవాలకు పోలీసులు డీజేలు నిషేధించారు.



తాండూరులో బేకరి వద్ద జన సందడి

బ్రిడ్జి పనులు పునః ప్రారంభించాలని వినతి

తాండూరు రూరల్: మండలంలోని నారాయణపూర్ గ్రామ సమీపంలో కాగ్నా నదిపై నిర్మిస్తున్న బ్రిడ్జీ పనులు అర్ధాంతరంగా ఆగినందున వెంటనే పనులు పునః ప్రారంభించేలా చూడాలని కోరుతూ మంత్రి మహేందర్‌రెడ్డికి సీపీఐ నేత జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆగ్రామస్తులు విన్నవించారు. ఆదివారం తాండూరులోని మంత్రి నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే రైల్వే శాఖ ఉన్నతాధికారులతో మంత్రి మాట్లాడి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని కోరారు.

ఈ ఏడాది 150 కేసులు నమోదు

● ఎస్ఐ రేణుకరెడ్డి

తాండూరు రూరల్: కరన్‌కోట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఏడాది 150 క్రైం కేసులు నమోదయ్యాయని ఎస్ఐ రేణుకరెడ్డి తెలిపారు. ఆమె ఆదివారం కరన్‌కోట్ పోలీస్‌స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. 2016-17 సంవత్సరం 150 క్రైం కేసులు నమోదు కాగా 19 ఆత్మహత్యలు, 22 రోడ్డు ప్రమాదాల్లో 10 మంది మృతిచెందగా 12 మంది గాయపడ్డారని, 8 బెల్టు షాపు కేసులు, 5 జూదం కేసులు, 11 గుట్కా కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ 162 కేసులు నమోదయ్యాయని చెప్పారు. 5,143 వాహనాలను తనిఖీ చేయగా, రూ.5లక్షల 74వేల 400 జరిమానా విధించినట్లు ఆమె వివరించారు. 26 స్మోకింగ్ కేసులు, 23 పెట్టి కేసులు నమోదయ్యాయని చెప్పారు. సమస్యాత్మక గ్రామాలుగా జినుగుర్తి, మల్కాపూర్, సిరిగిరిపేట్, కరన్‌కోట్ గ్రామాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ ఏడాది గత మూడేళ్లతో పోలిస్తే క్రైం కేసులు తగ్గాయని వివరించారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ



మొమెంటో అందజేస్తున్న వారణాసి

బషీరాబాద్: మండల కేంద్రంలో మూడు రోజులుగా స్వర్గీయ మాణిక్‌రావు జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఈ టోర్నీలో వివిధ గ్రామాల నుంచి యువకులు జట్లుగా పాల్గొని ఆడారు. ఈ టోర్నీలో విజేతగా నిలిచిన బంజార సంఘం జట్టుకు రూ.5వేలు, బిగ్ ఎన్‌కేటీ రన్నరప్‌కు రెండో స్థానంలో నిలవడంతో రూ.3వేలు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా బాబు వారణాసి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని ఛాలెంజ్‌గా తీసుకుని గెలుపుకోసం మరోసారి ప్రయత్నించాలని ఆయన యువతకు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, రాజరత్నం, వార్డు సభ్యులు రామునాయక్, రాఘేందర్‌రావు పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో బీజేపీ బూత్ కమిటీలు

బషీరాబాద్: మండలంలోని నీళ్లపల్లి, నవాంద్గి, మంతన్‌గౌడ్ గ్రామాల్లో ఆదివారం బీజేపీ బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. మండల బీజేపీ అధ్యక్షుడు రాజ్‌కుమార్ కుల్కర్ణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి గాజుల వివేక్, మహేష్‌కుమార్, రవి రాథోడ్, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

● మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాసంపత్ దంపతుల ఆధ్వర్యంలో మహాపడిపూజ

● హాజరైన మంత్రి మహేందర్‌రెడ్డి



పూజలు నిర్వహిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరు: తాండూరు శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో ఆదివారం అయ్యప్ప నామస్మరణ మార్మోగింది. తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాసంపత్ దంపతులు మహా పడిపూజ నిర్వహించారు. అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకంతోపాటు 18మెట్ల పూజ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప భక్తి సంకీర్తనలతో దేవాలయం మార్మోగింది. పడిపూజకు మంత్రి మహేందర్‌రెడ్డితోపాటు వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నేతలు, వ్యాపారులు, ఉద్యోగులు హాజరయ్యారు. అయ్యప్పస్వాముల తోపాట్పుఎద్ద ఎత్తున భక్తులు పూజలో పాల్గొన్నారు. అన్నదానం నిర్వహించారు. మంత్రి వెంట జడ్పీటీసీ రవీందర్ గౌడ్, ఎంపీపీ సాయన్నగౌడ్, రైతు సమితి అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ శెట్టి అమిత్, కౌన్సిలర్ రవికుమార్ తదితరులున్నారు.

'అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలి'

తాండూరు రూరల్: ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను చూసి ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఆదరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పటేల్ రవిశంకర్ చారిటేబుల్ ట్రస్ట్ చైర్మన్ రవిశంకర్ కోరారు. ఆదివారం తాండూరు మండలం చెనిగేష్‌పూర్, కోణాపూర్ గ్రామాల్లో ఆయన పర్యటించి బీజేపీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గ ప్రజలు ఈ సారి బీజేపీ అభ్యర్థిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పటేల్ విజయ్‌కుమార్, నియోజకవర్గ కన్వీనర్ పూజారి పాండు, మహిళ నాయకురాలు జయశ్రీ, జిల్లా నాయకులు బొప్పి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువా కప్పుతున్న రవిశంకర్

ధ్వంసమైన పైప్‌లైన్.. వృధాగా నీరు



పైప్‌లైన్ నుంచి వృద్ధాగా పోతున్న నీరు

తాండూరు: పైప్‌లైన్ ధ్వంసమై....మూడు రోజులైనా పట్టించుకునే వారే లేరు. అధికారులు కాని...పాలకులు కాని పట్టించుకోకపోవడంతో నీరు వృధా పోవడమే కాక ప్రజలకు రోగాలు ప్రబలే అవకాశాలున్నాయి. అధికారులు తక్షణమే స్పందించకపోతే కలుషిత నీరు తాగి ప్రజలు ఆస్పత్రి పాలయ్యే అవకాశాలున్నాయని పలువురు వాపోతున్నారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని సాయిపూర్ రోడ్డు మార్గంలో శాంతినగర్ కాలనీ పరిధిలోకి వచ్చే(నీలకంఠం ఇంటి సమీపంలో) ప్రాంతంలో మున్సిపల్ నీటిని సరఫరా చేసే పైప్‌లైన్ పగిలింది. మూడు రోజుల క్రితం ధ్వంసమైన ఈ పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టలేదు. పైప్‌లైన్ లీకేజీతో నీరంతా రోడ్డుపై పారి వృధాగాపోతుంది. లీకేజీతో పైపుల్లోకి వెళ్లే కలుషిత నీరు తాగి ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలున్నాయి. వెంటనే మున్సిపల్ అధికారులు మరమ్మతులు చేపట్టి వృధా నీటిని అరికట్టాలని కోరుతున్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

● కరన్‌కోట్ ఎస్ఐ-2 రాజు

తాండూరు రూరల్: వాహనదారులు వాహనాలను ట్రాఫిక్ రూల్స్ పాటించి నడిపించాలని కరన్‌కోట్ ఎస్ఐ-2 రాజు సూచించారు. ఆదివారం తాండూరు-చించొళి రోడ్డు మార్గంలో మైన్స్ చెక్ పోస్టు వద్ద వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్‌పై ఎస్ఐ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

తాండూరు రూరల్: "చలో శంషాబాద్ మత్స్యకార మహాగర్జన" వాల్‌పోస్టర్‌ను ఆదివారం మత్స్యసహకార సంఘం ఆధ్వర్యంలో తాండూరులో ఆవిష్కరించారు. రెండవ మహాసభలు ఈనెల 5న శంషాబాద్ ఆర్‌బీ.నగర్ గ్రౌండ్ లో జరిగే మహాసభల్లో విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకు రాష్ట్ర నలు మూలల నుంచి 500 మంది ప్రతినిధులు పాల్గొంటారని, మత్స్యకారుల సమస్యలపై రెండు రోజులపాటు చర్చించడం జరుగుతుందని ఎంకెఎంకెఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్బని బసయ్య తెలిపారు.

టీమాస్ కమిటీ ఎన్నిక

తాండూరు: టీ-మాస్ తాండూరు మండల నూతన కమిటీని పట్టణంలోని నేతాజీ గురుదేవ్ స్కూల్‌లో ఎన్నుకున్నారు. టీ-మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ కన్వీనర్ మల్లేష్, కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్, చంద్రయ్య, బసయ్యల ఆధ్వర్యంలో కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా జి.సుధాకర్, కన్వీనర్‌గా బి.జైపాల్, కో-కన్వీనర్‌గా రాజ్‌కుమార్, కమిటీ సభ్యులుగా శ్రీనివాస్, చెన్నయ్య, భీమప్ప, వెంకటేష్, హన్మంతు, రాములు(టీచర్), దస్తయ్య, మొగులయ్య, యాదగిరిలను ఎన్నుకున్నారు.

ఇన్‌-చార్జి ఎంపీడీవోగా సుధాకర్

బషీరాబాద్: బషీరాబాద్ ఇన్‌చార్జీ ఎంపీడీవోగా సుధాకర్‌ను నియమించారు. యాలాల ఎంపీడీవోగా కొనసాగుతున్న ఈయనను బషీరాబాద్‌కు ఇన్‌చార్జీ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ ఇన్‌చార్జీ ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్న ఉమాదేవి వారంల్లోనే నవాబుపేట మండల సూపరింటెండెంట్‌గా వెళ్లిపోయారు. దీంతో యాలాల ఎంపీడీవో సుధాకర్‌కు బాధ్యతలు అప్పగించారు.

ముదిరాజ్ సంఘం ఎన్నిక

బషీరాబాద్: బషీరాబాద్ మండలం నీళ్లపల్లిలో ఆదివారం ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా, నియోజకవర్గం ముదిరాజ్ సంఘం నాయకులు ఉత్తంచంద్, రాందాస్, బోయిని వెంకటయ్యల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా డిల్లీ ముత్యప్ప, ఉపాధ్యక్షులుగా పికె.నర్సింహులు, పికె.పెంటప్ప, టి.హన్మంతు, ప్రధాన కార్యదర్శిగా వడ్ల శ్రీనివాస్, కార్యదర్శిగా పికె. రాములు, కోశాధికారిగా కిష్టయ్యలు ఎన్నికయ్యారు. ముదిరాజ్‌ల అభివృద్ధికి కృషి చేస్తానని ముత్యప్ప పేర్కొన్నారు.

తాండూరు 'విజన్' టాప్

గ్రామీణ ప్రాంతంలో విజయవంతంగా నడుస్తున్న విజన్ సెంటర్లు

ఆదరణ లేని వారికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు

లయన్స్‌క్లబ్ సహకారంతో సాధురాం ఆస్పత్రి వైద్యుల పరీక్షలు

ఆరు నెలల కాలంలోనే 300 దాటిన శస్త్ర చికిత్సలు



తాండూరు విజన్ సెంటర్‌కు కంటి పరీక్షల కోసం వచ్చిన రోగులు

తాండూరు : విజన్ లక్ష్యం కంటి శస్త్ర చికిత్సలు చేయించడం.. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో కలిపి నాలుగు విజన్ సెంటర్లను ప్రారంభించారు. లయన్స్‌క్లబ్ వారు ప్రారంభించిన ఈ మహోత్తర కార్యక్రమానికి సాధురాం హాస్పిటల్ చేయూత నందిస్తుంది. ఆ ఆస్పత్రి సహకారంతో పూర్తిగా గ్రామీణ ప్రాంతమైన తాండూరు విజన్ సెంటర్ మిగతా మూడు సెంటర్ల కంటే టాప్‌గా నిలిచింది. ఇందుకు పూర్తి గ్రామీణ ప్రాంతంలో ఈ సెంటర్‌ను నెలకొల్పడం ద్వారా సాధ్యమైంది. మిగతా మూడు సెంటర్లు నగర శివారులో ఉన్నాయి. ప్రస్తుతం మూడు సెంటర్లు మామూలుగా కొనసాగుతున్నాయి. ఆ సెంటర్లతో పోలిస్తే తాండూరు సెంటర్ దృష్టిలోపం, కంటి సమస్యలతో బాధపడుతున్న పేద వర్గాలకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడంలో ముందుంది. సాధారణ కన్సల్టెన్స్ ఫీజు రూ.30లతోనే కంటి పరీక్షలు నిర్వహించి తదనంతరం కంటి శస్త్ర చికిత్సలు అవసరమైతే ఉచితంగా జరిపిస్తున్నారు. తాండూరులో లయన్స్‌క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన విజన్ సెంటర్ పేరుతో నిరుపేదల కోసం హైదరాబాద్ సాధురాం ఆస్పత్రి వైద్యుల సహకారంతో తాండూరు లయన్స్‌క్లబ్ శాఖ జూన్ 17న తాండూరులో విజన్ సెంటర్‌ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవ ం చేయించారు. ప్రతి సోమవారం సాధురాం ఆస్పత్రి నుంచి కంటి వైద్య నిపుణులతోపాటు నలుగురు వైద్య సిబ్బంది తాండూరు విజన్ సెంటర్‌కు వచ్చి కంటి పరీక్షలు చేస్తున్నారు. శస్త్ర చికిత్సలు అవసరమున్న వారిని గుర్తించి అదేరోజు లయన్స్‌క్లబ్ సహకారంతో ఉచిత రవాణా, భోజన సౌకర్యాలను పేషంట్‌కు కల్పించి రూ.25వేల వ్యయం కాగల కంటి శస్త్ర చికిత్సలను ఉచితంగా చేయిస్తున్నారు. శస్త్ర చికిత్స అనంతరం రెండు రోజులకు రోగులను తిరిగి ఇంటికి పంపిస్తారు. ఈ విజన్ సెంటర్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 300 మందికి శస్త్ర చికిత్సలు జరిపించారు. ప్రైవేటు ఆస్పత్రిలో అయితే ఈ శస్త్ర చి కి త్స ల కోసం దాదాపు రూ.30లక్షలు ఖర్చు అయ్యాయి. అలాంటిది సాధురాం ఆస్పత్రి వారు ప్రతి మంగళవారం ఆపరేషన్లు చేయించి బుధవారం పరీక్షించి తిరిగి పంపిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబీకులు అండగాలేని అనాథలకు, పెద్ద దిక్కులేని వారికి ఈ చికిత్సా కేంద్రం ఎంతో దోహద పడుతుంది. గతంలో లయన్స్‌క్లబ్ వారు నెలలో ఒకసారి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించేవారు. ఇప్పటి వరకు 30 క్యాంపులు నిర్వహించినట్లు లయన్స్‌క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

మంత్రి చొరవ చూపాలి..



స్థల కేటాయింపు విషయంలో పలుమార్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. ఆయన ప్రత్యేక చొరవ తీసుకొని స్థలం కేటాయించాలి. ఈ ప్రాంతంలోని ప్రజలకే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న వారికి కంటి శస్త్ర చికిత్సలను చేయించేందుకు ఈ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుంది.

- దామోదర్, జిల్లా జాయింట్ ట్రెజరర్

భవనానికి స్థలం కేటాయించాలి

నిరుపేదలకు ఎంతో తోడ్పాటునందిస్తున్న ఈ సంస్థకు శాశ్వత భవనం కోసం 1994 నుంచి స్థలం కేటాయించాలని లయన్స్‌క్లబ్ ప్రతినిధులు కోరుతున్నారు. 23ఏళ్లుగా లయన్స్‌క్లబ్ ప్రతినిధుల విజ్ఞాపనలను పాలకులు పట్టించుకోవడం లేదు. అధికారులు స్థలాన్ని చూపించడం లేదు. సేవా భావంతో కొనసాగుతున్న ఈ సెంటర్‌కు శాశ్వత భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి మహేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపించాలని పలువురు కోరుతున్నారు. తాత్కాలిక భవనం ప్రారంభోత్సవ సమయంలో కూడా స్థలం కేటాయింపులకు హామీ ఇచ్చిన విషయం విధితమే. శాశ్వతంగా సెంటర్‌ను ఏర్పాటు చేసే విషయమై లయన్స్‌క్లబ్, సాధురాం ఆస్పత్రి వారు పరిశీలిస్తున్నారు. ఇక్కడ సెంటర్ ఏర్పాటు చేస్తే వికారాబాద్ జిల్లాతోపాటు మహబూబ్‌నగర్ జిల్లా, సంగారెడ్డి జిల్లాకు చెందిన వారు, కర్ణాటక తదితర పాంతాల కంటి రోగులకు ఉపయోగపడే అవకాశం ఉంది.



కంటి వైద్య పరీక్షలు చేస్తున్న సాధురాం ఆస్పత్రి వైద్యులు

స్థలం కేటాయిస్తే నిధులొస్తాయి



కంటి శస్త్ర చికిత్సల కోసం శాశ్వత సెంటర్ కోసం స్థలాన్ని కేటాయించాలి. ఈ స్థలాన్ని కేటాయిస్తే 2019-20 సంవత్సరంలో ల్యాండ్ ఓనర్‌షిప్ లభిస్తే ఇంటర్‌నేషనల్ లయన్స్‌క్లబ్ నుంచి ఆస్పత్రి నిర్మాణానికి నిధులు వస్తాయి. ఒక ఎకరా స్థలం ఇస్తే సరిపోతుంది.

- రమేష్‌చంద్రపండిత్, గవర్నర్ లయన్స్‌క్లబ్

అన్నింటికీ ఆధారే..!

చేవెళ్ల: ప్రస్తుతం ఎవరినోటి వెంట విన్నా... ఆధార్ మాటే ఒక్కటేమిటి అన్నింటికీ ఆధార్ ఆధారంగా మారింది. సిమ్‌కార్డు, గ్యాస్, బ్యాంకు ఖాతా, రిజిస్ట్రేషన్, భూమి రికార్డులు, రైతుల విత్తనాలు, విద్యార్థి చదువు.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి. అన్నింటికీ ఆధార్‌ను ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ఆధార్ కార్డును కేంద్ర ప్రభుత్వం అన్ని సేవలకు తప్పనిసరి చేయగా, రాష్ట్ర ప్రభుత్వంతో పాటు పలు ప్రైవేటు సంస్థలు కూడా ఆధార్‌నే ప్రామాణికంగా తీసుకోవడం ప్రారంభించారు. అయితే కొన్నింటికి గడువులోగా ఆధార్ అనుసంధానం చేయకపోతే సేవలు నిలిపివేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ ప్రక్రియతో ముఖ్యంగా ఇంకా గ్రామీణులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే ప్రభుత్వం ఆధార్ అనుసంధానంపై మరింత అవగాహన కల్పించాలని ప్రజలు పేర్కొంటున్నారు.

అనుసంధానంపై అవగాహన పెంచాలి



గ్రామాల్లో ప్రజలకు ఆధార్ అనుసంధానంపై అవగాహన కల్పించాలి. ముఖ్యంగా పోస్టాఫీసులు, బ్యాంకులలో ఆధార్ అనుసంధానం ఎలా చేసుకోవాలో చాలా మందికి తెలియదు. ప్రభుత్వమే అవగాహన కల్పించి ప్రత్యేక అనుసంధాన కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

- వెంకటేశంగుప్తా, చేవెళ్ల

బ్యాంక్ ఖాతాలకు..

బ్యాంక్ ఖాతాలకు, ఫైనాన్షియల్ కంపెనీలకు ఆధార్ అనుసంధానం చేయడానికి ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు గడువు విధించారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌తో తప్పనిసరిగా బ్యాంకులు, ఫైనాన్షియల్ కంపెనీలు, ఖాతాదారుల ఆధార్ వివరాలను ఆప్‌డేట్ చేయాలి. గడువులోగా బ్యాంకుల్లో ఆధార్ అందజేయకపోతే ఆఖాతాలు రద్దువుతాయి. రూ.50 వేలకు మించి నగదు బ్యాంక్ లావాదేవీలకు ఆధార్ వివరాలు తప్పనిసరి. సంబంధిత బ్యాంక్ శాఖల ఏటీఎం నుంచి కూడా ఆధార్ అనుసంధానం విధానం అందుబాటులో ఉంటుంది.

పాన్‌కార్డుకు..

పాన్‌కార్డుతో ఆధార్ అనుసంధానం చేసుకోవడానికి ఆగస్టు31 ఆఖరు తేదీ ప్రకటించినప్పటికి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడంతో గడువును డిసెంబర్ 31 వరకు పెంచారు.

సామాజిక పథకాలకు..

సామాజిక భద్రత పింఛన్లు, గ్యాస్ రాయితీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉపకార వేతనాలకు ఇతర సామాజిక భద్రతా పథకాలకు ఆధార్ అనుసంధానం చేసుకునేందుకు తుది గడువు డిసెంబర్ 31కే విధించారు. సంబంధిత శాఖ సిబ్బందితో ఆయా సర్వీసులకు ఆధార్ అనుసంధానం చేసుకోవాల్సి ఉంటుంది.

సిమ్‌కార్డుకు..

మొబైల్ సిమ్‌కార్డుకు ఆధార్ అనుసంధానం చేయకపోతే ఆనంబర్ రద్దువుతుంది. ఇప్పటికే అన్ని నెట్‌వర్క్‌ల నుంచి సెల్ వినియోగదారులకు అనుసంధానం చేసుకోవాలని ఎస్‌ఎంఎస్‌లు పంపుతున్నారు. ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాల్సిన వారు ఫిబ్రవరి 2018లోగా పూర్తి చేసుకోవాలి.

మీసేవల చుట్టూ తిరుగుతున్నారు



మండలంలో చాలా మందికి ఆధార్ నంబర్లు అప్‌డేట్‌లో లేవు. ప్రభుత్వ పథకాలకు ఆధార్ అనుసంధానం చేయాలంటే బయోమెట్రిక్ తో సరిపోవాలి. రైతులు, కూలీలు, వృద్ధుల్లో అధికం వేలిముద్రలు బయోమెట్రిక్‌కు సరిపోక రోజుల తరబడి మీసేవా కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు.

- అత్తెల్లి రవీందర్‌రెడ్డి, చేవెళ్ల





విద్యుత్ కాంతులలో నోవాటెల్



మేడ్చల్‌లో రంగులు అమ్ముతున్న దృశ్యం



చిలుకూరు బాలాజీ గుడిలో కిక్కిరిసిన భక్తులు

2018 స్వాగతం

నూతన సంవత్సరాన్ని జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో స్వాగతించారు. కేకులను కొనుగోలు చేసి అర్ధరాత్రి వాటిని కోసి ఒకరికొకరు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బేకరీలు, చికెన్ సెంటర్లు, మందు దుకాణాలు కిటకిటలాడాయి.



షాద్‌నగర్‌లో 2018 ఆకారంలో విద్యార్థులు





కేకులు కొనుగోలు చేస్తున్న దృశ్యం



ఆమనగల్‌లో రంగుల అమ్మకాలు





వివిధ ఆకారాల్లో తయారైన కేకులు



శామీర్‌పేట లియోనియో రిసార్టులో పర్యాటకుల సందడి



రిసార్టుల్లో ఉల్లాసంగా చిన్నారులు



శంషాబాద్‌లో బేకరీ వద్ద జనం



వికారాబాద్‌లో కేకలు తీసుకుపోతున్న దృశ్యం



తాండూరులో బేకరీ వద్ద కిక్కిరిసిన జనం



మేడ్చల్‌లో వెలసిన కేకుల దుకాణం



ఆమనగల్‌లో చికెన్ సెంటర్ వద్ద జనం



కొడంగల్‌లో బేకరీ వద్ద కిటకిట

రక్త సంబంధాలు



Panditi Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి -వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు: సోదరి కొడుకు - మేనల్లుడు; సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి స్త్రీ అయినప్పుడు: సోదరుడి కుమారుడు - మేనల్లుడు; సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్‌డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు

సమాధానం : (బి)

వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్

సమాధానం : (డి)

వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్ నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైన కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ

సమాధానం : (బి)

వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

సమాధానం : (సి)

వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు" అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?

ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె

సమాధానం : (సి)

వివరణ : ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ
నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే. కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు

సమాధానం : (డి)

వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?

ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు

సమాధానం : (బి)

వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

అడ్మిషన్స్

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డి కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 20
చిరునామా: Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
వెబ్‌సైట్:http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

ఎఫ్‌టిఐఐ & ఎస్‌ఆర్‌ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్‌రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.

జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018

ఫిల్మ్ కోర్సులు

విభాగాలు: డైరెక్షన్ & స్క్రీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫి, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యార్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్క్రీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.

టీవీ కోర్సులు

విభాగాలు: డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫి, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 25
వెబ్‌సైట్: http://www.ftiindia.com/admission.html

Define population and community

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.
Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.
2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.
Hydrophytes are 5 types based on the way of developing in water.
1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.
2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.
3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia
4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria
5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

Ans. Morphological adaptations in hydrophytes :
1) Roots may be absent or poorty developed.
2) In some plants submerged leaves compensate for roots.
3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots

Jr. Inter Botany

are well developed with distinct root caps.
4) In some plants, root caps are replaced by root pockets.
5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.
6) Stem is long, slender and flexible.
7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.
8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

Ans. Anatomical Adaptations :
1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.
2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.
3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.
4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).
5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.
6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.
7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.



Y.Somaprasad Reddy
Senior Faculty

4. **Write a brief account on classification of xerophytes.**

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes. Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.
1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus
2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.
Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe
3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

Ans. Morphological adaptations in xerophytes :
1) Roots are long with extensive branching spread over wide areas.
2) Root hairs and root caps are very well developed.
3) Stems are usually covered by hairs and or waxy coatings.
4) Stems are stunted, woody, hard and covered with thick bark.
5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

Ans. Anatomical adaptations :
1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.
2) Epidermal cells are thick walled and may have silica crystals.
3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.
4) Leaves and stem of Calotropis consists of waxy coating.
5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.
6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.
7) Mechanical tissues are very well developed.
8) Vascular tissues are very well developed.

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com



365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మనకిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్థకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసిన వారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం

2.horse

3. घोड़ा




సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ



దారి కనుక్కోండి



రంగులు వేయండి

పొడుపు కథలు

పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.

జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....


జవాబులు

1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS


సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్



బొమ్మ గీయండి



చుక్కలు కలపండి

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00
PVR 10.00,1.05,4.10,7.15,10.20
PVR బంజారాహిల్స్ 10.15,7.45,11.00
PVR 10.05,1.25,4.20,7.55,10.50
PVR 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00
INOX 9.30,12.15,4.30,7.30,10.30

INOX 10.00,1.40,4.15,7.20,10.40
Cinemas Ameerpet 11.30,1.30,7.45,10.45
Cinemas Shamerpet 10.00,4.15,7.30,10.30
Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10
Cinépolis 10.15,1.50,4.30,7.10,10.45
Cinépolis 9.45,1.10,3.55,7.55,10.15

Cinépolis Attapur 10.20,1.20,4.10,7.50,10.00
TIVOLI సికింద్రాబాద్ 1.50,7.50,10.40
దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN 10.30,1.40,4.20,7.30,10.20
ASIAN కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20

Asian Cinepride మూసాపేట - 11.30,2.30,6.30,9.30
ASIAN 10.45,1.40,4.20,7.35,10.10
ASIAN Radhika 10.45,1.40,7.35,10.15
ASIAN Shiva Ganga ఎ/సి - 11.15,2.00,6.00
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15

Multiplex 11.00,1.45,4.45,7.45,10.45
ASIAN Shah చింతల్ - 2.15,9.15
ASIAN శ్రీదేమి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మీ - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మీ - మహబూబాబాద్
భవాని - ఖాజిపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మీ - మర్రిపెడ
శ్రీలక్ష్మీ - డోర్నకల్
మహాలక్ష్మీ - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెఎం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మీ - మెట్‌పల్లి
లక్ష్మీ ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మీ ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తల్
లక్ష్మీ ఎ/సి - కోస్గి
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల
లక్ష్మీ ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మీ - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మీ ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మీ - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదుర్గ



భగవద్గీత కంఠస్థ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో మిషన్ నిర్వాహకులు

భగవద్గీత కంఠస్థ పోటీలు

జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న 82 మంది విద్యార్థులు

వికారాబాద్ అర్బన్ : ప్రతి ఒక్కరూ భగవద్గీత పారాయణం చేయాలని చిన్మయ మిషన్ అధ్యక్షులు రమేష్‌కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సిద్దార పాఠశాలలో భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. చిన్మయమిషన్ ఆధ్వర్యంలో జిల్లాలో ఎల్‌కేజీ నుంచి 10వ తరగతి విద్యార్థులకు జిల్లాస్థాయిలో భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో సుమారుగా 750 మంది విద్యార్థిని విద్యార్థులు వివిధ స్థాయిలలో పాల్గొన్నారన్నారు. వారిలో నుంచి జిల్లా స్థాయికి ఎంపికైనా 82 మంది విద్యార్థులకు ఇక్కడ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించామన్నారు. వీరిలో క్యాటగిరిపరంగా బహుమతులు అందించడం జరిగిందని తెలిపారు. ఏ క్యాటగిరిలో ఎల్‌కేజీ నుంచి ఫస్ క్లాస్ వరకు నిర్వహించిన పోటీల్లో మొదటి బహుమతి సాయి వీక్షిత(లీటిల్ ఎల్లి పాఠశాల వికారాబాద్) ద్వితీయ బహుమతి కె. సంజన బాలగోకులం చన్‌గోముల్, తృతీయ బహుమతి ఏ. శ్రీ వర్షిత సిదార్థ స్కూల్ వికారాబాద్, బీ క్యాటగిరిలో మొదటి బహుమతి పి. హర్షిక, భృంగీ పాఠశాల వికారాబాద్, ద్వితీయ బహుమతి అక్షర, తృతీయ బహుమతి గౌరి న్యూ నాగార్జున స్కూల్ వికారాబాద్, సీ క్యాటగిరిలో మొదటి బహుమతి పావని, ద్వితీయ బహుమతి శ్రీవంశిక, తృతీయ బహుమతి అదితి, ప్రోత్సహాక బహుమతి వ్యాస సిద్దార్థ స్కూల్, అన్సిక భృంగీ పాఠశాల, డీ క్యాటగిరిలో మొదటి బహుమతి వర్ష, ద్వితీయ బహుమతి శ్రీవర్ష సిద్దార్థ పాఠశాల, తృతీయ బహుమతి సాయి వర్షిణి కాకతీయ టెక్నో స్కూల్ వికారాబాద్ వారు గెలుపొందారు. ఈ సందర్భంగా చిన్మయ మిషన్ అధ్యక్షులు రమేష్‌కుమార్ విద్యార్థులను అభినందించారు. వీరకాంతం, కృష్ణగౌడ్, చిన్నకృష్ణ, కజ్జపు రమేష్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కజ్జపు రమేష్‌కుమార్, నాగభూషణం, బద్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల క్యాలెండర్ ఆవిష్కరణ

తాండూరు : ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం తాండూరు పట్టణంలోని కాళికాదేవి మందిరంలో ఆ సంఘం నూతన సంవత్సర 2018 క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జీ ఎం.రమేష్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాండూరు ప్రాంతంలో ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఐక్యతను చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువజన సంఘం నేతలు ఎస్‌పి.రవి, టైలర్ రమేష్, కె.రాములు, ఎర్రం శ్రీధర్, కౌన్సిలర్ పరిమిళ, కాళికాదేవి ఆలయ చైర్మన్ గిరిధర్, బీసీ సంఘం కన్వీనర్ రాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అనంతయ్య, ముదిరాజ్ సంఘం నేతలు ఉత్తంచంద్, రాందాస్, శ్రీనివాస్(చిన్న), బీజేపీ నేత కృష్ణ ముదిరాజ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ కార్యదర్శుల నియామకం..

తాండూరు : తాండూరు పట్టణం బీజేపీ కార్యదర్శులుగా భాస్కర్, కందనెల్లి సంగమేశ్వర్‌లను నియమించినట్లు పట్టణ బీజేపీ అధ్యక్షుడు బంట్వారం భద్రేశ్వర్ తెలిపారు. పార్టీని పటిష్ట పరచడంలో భాగంగా ఈ నియామకాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తామని కొత్తగా నియామకమైన కార్యదర్శులు వెల్లడించారు.

కిటకిటలాడిన మద్యం, మాంసం దుకాణాలు

షాద్‌నగర్‌అర్బన్: నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం మద్యం, మాంసం దుకాణాలు కిటకిటలాడాయి. షాద్‌నగర్ పట్టణంలోని మద్యం, మాంసం దుకాణాలు కిటకిటలాడాయి. పట్టణ వాసులే కాకుండా గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు సైతం అధిక మొత్తంలో మద్యం, మాంసం కొనుగోళ్లు చేశారు. అలాగే నూతన సంవత్సరానికి స్వాగతం పలుకడానికి కేకులను కొనుగోలు చేశారు.

వెంకట్‌రెడ్డిని పరామర్శించిన మంత్రి, ఎంపీ

నందిగామ: షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జిల్లెల్ల వెంకట్‌రెడ్డిని ఆదివారం రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సి. లక్ష్మారెడ్డి, పార్లమెంటు సభ్యుడు ఏపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌లు పరామర్శించారు. వెంకట్‌రెడ్డి తల్లి పార్వతమ్మ ఇటీవల మరణించడంతో ఆదివారం దశదినకర్మ జరిగింది.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

కేశంపేట : కేశంపేట మండల ప్రజలకు నూతన సంవత్సరాది శుభాకాంక్షలను ఆయా పార్టీల నాయకులు తెలిపారు. ఈ సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలి పినవారిలో జడ్పీటీసీ పల్లె నర్సింగ్‌రావు, ఎంపీపీ వర్కాల లక్ష్మమ్మ, ఎన్. మురళీధర్‌రెడ్డి, పి.నర్సింహ యాదవ్, నాయకులు పల్లె ఆనంద్‌కుమార్, వర్కాల లక్ష్మీనారాయణగౌడ్, భూపాల్‌రెడ్డి, వై.వెంకన్నయాదవ్, పల్లె అంజయ్యలు శుభాకాంక్షలు తెలిపారు.



దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భారీ ఏర్పాట్లు

మొయినాబాద్ : రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ దేవాలయానికి ఆంగ్ల నూతన సంవత్సర మొదటి రోజు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉండటంతో నిర్వాహకులు అందుకు సంబంధించిన. ఏర్పాట్లు పూర్తి చేశారు. దేవాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనం సోమవారం తెల్లవారు జామున 4 గంటలకే ప్రారంభించనున్నట్లు ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ సౌందర రాజన్, కన్వీనర్ గోపాలకృష్ణ స్వామి, అర్చకులు రంగరాజన్ తెలిపారు. ఆలయంలో రెండు క్యూలైన్ల ద్వారా ఆలయ మండపం నుంచి మహాద్వార దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. సోమవారం ఆలయంలో ప్రతి రోజు నిర్వహించే 11, 108 ప్రదక్షణలు పూర్తిగా నిలిపివేయనున్నట్లు చెప్పారు.

భారీ బందోబస్తు

ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ, పోలీసులు క్యూలైన్ల కోసం బారికేడ్లు ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్ ఆలయానికి కిలోమీటర్ దూరంలో మూడు చోట్ల ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్సులు సైతం ఆలయానికి కిలోమీటర్ దూరంలోనే నిలిపి వేయనున్నారు. అక్కడి నుంచి భక్తులు కాలినడకన ఆలయానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. శంషాబాద్ జోన్ డీసీపీ పద్మజ పర్యవేక్షణలో నలుగురు సీఐలు, 14మంది ఎస్ఐలు, 27 ఎఎస్ఐలు, 154 మంది కానిస్టేబుళ్లు, 25 మంది మహిళా కానిస్టేబుళ్లు, 100 మంది వలంటీర్లు బందోబస్తులో పాల్గొననున్నారు. ఆదివారం సాయంత్రం మొయినాబాద్ సీఐ సునీత దేవాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులను క్షుణ్ణంగా తనిఖీలు చేసిన అనంతరమే లోనికి పంపనున్నారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆలయ కమిటీ కన్వీనర్ గోపాల కృష్ణస్వామి

మహేశ్వర మహా పిరమిడ్‌లో

ముగిసిన ధ్యాన మహోత్సవ వేడుకలు

- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- పిరమిడ్ ట్రస్ట్ సభ్యులను సత్కరించిన పత్రీజీ
- పాల్గొన్న మాజీ ఎంపీలు మంద జగన్నాథ్, మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు



వేడుకలలో మాట్లాడుతున్న పత్రీజీ

కడ్తాల్ : కడ్తాల మండల కేంద్రం సమీపంలోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్‌లో ధ్యాన మహోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా ముగిశాయి. ధ్యాన మహా చక్రం-8లో భాగంగా 14 రోజుల పాటు ధ్యాన సభలు నిర్వహించారు. పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు, ధ్యానగురువు సుభాష్ పత్రీజీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ధ్యాన, శాఖాహార జగత్తే లక్ష్యంగా నిర్వహించిన ధ్యాన మహోత్సవ వేడుకలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల నుంచి ధ్యానులు, సందర్శకులు, పిరమిడ్ మాస్టర్లు హాజరయ్యారు. కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, జడ్పీ చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి, ప్రముఖ సినీ డైరక్టర్ బి.వి. రెడ్డితో కలిసి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు టి.జి.వెంకటేశ్ ధ్యాన మహా చక్రం-8 వేడుకలను ప్రారంభించారు. ముగింపు వేడుకలలో భాగంగా ఆదివారం తెల్లవారుజామున పత్రీజీ వేణునాద సామూహిక అఖండ ధ్యానం మూడు గంటల పాటు సాగింది. పత్రీజీ మాట్లాడుతూ.. వ్యక్తి పురోగమనానికి, సన్మార్గానికి, సంకల్ప శక్తికి ధ్యానం గొప్ప మార్గమన్నారు. ప్రపంచాన్ని ధ్యాన, శాఖాహారమయం చేయడమే లక్ష్యంగా పిరమిడ్ స్పిరిచ్యువల్ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. సహనాన్ని పెంచుకొని ముందుకు సాగే వారు అద్భుతంగా రాణించి ఆనందమయ జీవితాన్ని పొందుతారన్నారు. మాజీ ఎంపీలు మంద జగన్నాథ్, మల్లు రవి మాట్లాడుతూ.. అంతరించి పోతున్న మానవతా విలువల పెంపుకు ధ్యాన, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ.. భారత ధ్యాన విలువలు ప్రపంచానికే ఆదర్శమన్నారు. ముగింపు వేడుకల్లో పాల్గొన్న జగన్నాథ్, మల్లురవి, జైపాల్‌యాదవ్ పిరమిడ్‌ను సందర్శించి ధ్యాన కేంద్రంలో పత్రీజీతో కలిసి కొద్దిసేపు ధ్యానం చేశారు. అదేవిధంగా కేక్‌కట్ చేసి కొత్త సంవత్సరం వేడుకలు నిర్వహించి ధ్యానులు, సందర్శకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిరమిడ్ ట్రస్ట్ సభ్యులను, కళాకారులను, అతిథులను పత్రీజీ సన్మానించారు. ప్రముఖ సినీ ఫైట్‌మాస్టర్లు రామ్, లక్ష్మణ్‌ల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జానపద ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యువతుల బంజార నృత్య రూపకాలు అలరించాయి. పిరమిడ్ ట్రస్టీ చైర్మన్ హనుమంతరాజు ధ్యానులు, సందర్శకులు, అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పిరమిడ్ మేనేజింగ్ ట్రస్టీ రాంబాబు, సభ్యులు సాంబశివరావు, సురేశ్ బాబు, శివప్రసాద్, ప్రేమయ్య, నందప్రసాద్, మాధవి, దామోదర్ రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, పీఆర్‌వో రవిశాస్త్రి, కసిరెడ్డి జ్యోతి జగదీశ్వర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్, సర్పంచ్ వేణుగోపాల్, పార్టీల నాయకులు పాల్గొన్నారు.



పిరమిడ్ వద్ద పత్రీజీతో మాజీ ఎంపీ మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

ఆర్థికపరమైన రిజర్వేషన్లతోనే..

అసమానతలు దూరం

మంత్రి లక్ష్మారెడ్డి



రెడ్డి సేవా సమితి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి, ఎంపీ జితేందర్‌రెడ్డి

షాద్‌నగర్ : కుల, మతాలకు అతీతంగా ఆర్థికపరమైన రిజర్వేషన్లను తీసుకువస్తేనే సమాజంలోని అసమానతలు దూరమవుతాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అభిప్రాయపడ్డారు. షాద్‌నగర్ పట్టణంలో నిర్మించిన రెడ్డి సేవా భవన్‌ను ఆదివారం ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో కలిసి మంత్రి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అలాగే ఆవరణలో మొక్కలు నాటి రెడ్డి సేవా సమితి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం షాద్‌నగర్ రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు కొప్పుల మదన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రెడ్డి సేవా సమితి కులమతాలకు అతీతంగా పేదరిక నిర్మూలన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు రిజర్వేషన్లు కావాలని కోరుతున్న ప్రస్తుత తరుణంలో కుల, మతాలకు అతీతంగా ఆర్థికపరంగా రిజర్వేషన్లు తీసుకువస్తేనే సమాజంలోని పేదలందరికీ న్యాయం జరిగి ఆర్థిక అసమానతలు దూరమవుతాయని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కుల, మతాలకు అతీతంగా పేదలందరు బాగుపడాలని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, అందులో భాగంగానే కల్యాణలక్ష్మీ పథకాన్ని కులమతాలకు అతీతంగా పేదలందరికీ వర్తింపజేస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో అత్యధికంగా వ్యవసాయంపై ఆధారపడిన వారందరు ఆర్థికంగా ఎదగాలని, వ్యవసాయ రంగానికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తున్నదని మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యుడు ఏపీ జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సేవా సమితులు సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముందు చూపుతో రెడ్డి సంఘం ముందుకు వచ్చి హైదరాబాద్ ఆబిడ్స్‌లో రెడ్డి హాస్టల్ పెట్టడం వల్లనే ఎందరో పేదలు చదివి ఆర్థికంగా ఎదిగారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో రెడ్డి సేవా సమితులు ఐకమత్యంతో ముందుకు సాగుతూ ప్రజాభిమానం చూరగొనాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల వేదిక కోసం రెడ్డి సేవా భవన్‌ను నిర్మించుకుని ఇతరులకు స్ఫూర్తి దాయకంగా నిలిచారని అభినందించారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో సమానత్వం రావాలంటే కుల, మతాలకతీతంగా పేదలందరికీ రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రెడ్డి జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.రఘుపతిరెడ్డి రాజా బహదూర్ వెంకట్‌రాంరెడ్డి హాస్టల్‌ను నిర్వహిస్తూ పేదలు విద్యాపరంగా ఎదగడానికి సహకారం అందిస్తున్నామని గుర్తుచేశారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు అనంత నర్సింహారెడ్డి, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మార్కెట్ కమిటీ చైర్మన్ లింగారం యాదమ్మ, రెడ్డి సేవా సమితి పాలమూరు జిల్లా గౌరవ అధ్యక్షుడు చిన్నారెడ్డి, అధ్యక్షుడు తూము ఇంద్రసేనారెడ్డి, షాద్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.జగన్మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ మేకగూడ చైర్మన్ మామిడి జనార్ధన్‌రెడ్డి, కొందుర్గు చైర్మన్ పి.వెంకటేశ్వర్‌రెడ్డి, ఫరూఖ్‌నగర్ వైస్ ఎంపీపీ జి.నరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వి.నారాయణరెడ్డి, మేకగూడ సర్పంచ్ మంజులరెడ్డి, రెడ్డి సేవా సంఘాల రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వసంతరెడ్డి, కౌన్సిలర్లు సి.రాజేందర్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, శేరి నాగిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


బోటింగ్ చేస్తున్న సందర్శకులు

కోట్‌పల్లి ప్రాజెక్టు వద్ద
పర్యాటకుల సందడి

ధారూరు : డిసెంబర్ 31 ఆదివారం కావటంతో మండల పరిధిలోని కోట్‌పల్లి ప్రాజెక్టు వద్ద నూతన సంవత్సర సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులతో ప్రాజెక్టు వద్ద సందడిగా కనిపించింది. యువతీ, యువకులు ప్రాజెక్టు నీటిలో ఈతలు కొడుతూ గడిపారు. కుటుంబసభ్యులతో వచ్చినవారు ప్రాజెక్టు నీటిలో పిల్లా పాపలతో జలకాలాడారు. నీటిలో, ప్రాజెక్టు ఒడ్డుపై దంపతులు, స్నేహితులు, యువతీ యువకులు ఫొటోలు, సెల్ఫీలు దిగారు. టెంట్లు వేసుకుని వంటలు వండుకుని అక్కడే కొంత మంది భోజనాలు చేశారు. కొంత మంది సందర్శకులు ప్రాజెక్టు నీటిలో బోటింగ్ చేస్తూ ఎంజాయ్ చేశారు.